


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 27-11-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 60 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## అసెంబ్లీ కమిటీ హాల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అమరావతి (విజయభాను న్యూస్) : : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు, శాసన సభాపతి తమ్మినేని సీతారాం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రులు ధర్మాన కృష్ణదాస్,ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్, ఎస్‌బి.అంజాద్ బాషా, పాముల పుష్పశ్రీ వాణి, మంత్రులు పినిపే విశ్వరూప్,మేకతోటి సుచరిత, తానేటి వనిత, కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు, ఆదిమూలపు సురేష్, సీదిరి అప్పల రాజు, వెలంపల్లి శ్రీనివాస్, ముత్తంశెట్టి శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస వేణు గోపాల కృష్ణ,పేర్ని వెంకట్రామయ్య, బుగ్గన రాజేంద్ర నాథ్, కురసాల కన్నబాబు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## 'ఒకటో తరగతితో బీజం వేస్తే.. 20 ఏళ్ల తర్వాత పోటీ పరీక్షలకు సిద్ధం'



అమరావతి (విజయభాను న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో పెను మార్పులు తీసుకువచ్చామని ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సీఎం జగన్ విద్యారంగంపై శుక్రవారం ప్రసంగిం చారు. రాష్ట్రంలో ప్రతి విద్యార్థి చదువు కునే అవకాశం కల్పించామని, ఒకటో తరగతితో బీజం వేస్తే.. 20 ఏళ్ల తర్వాత పోటీ పరీక్షలకు సిద్ధం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. 96 శాతం మంది తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియం కోరుతున్నారని పేర్కొన్నారు. రైట్ టు ఇంగ్లీష్ మీడియం ఎడ్యుకేషన్ మారుస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. అంగన్‌వాడి నుంచి ఇంగ్లీష్ మీడియం వైపు పిల్లలను మళ్లించాలని తెలిపారు. విద్యాపరంగా సామాజిక న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. విద్యారంగంలో అవసరమైన మార్పులు, చేర్పులు చేపడుతున్నామని తెలిపారు.

20 మంది పిల్లలకు ఒక టీచర్‌ను.. అదే విధంగా సబ్జెక్టుల వారీగా టీచర్లను నియమించామని సీఎం తెలిపారు. అమ్మఒడి పథకంలో విద్యార్థుల తల్లులను భాగస్వామ్యం చేశామని చెప్పారు. పిల్లలను బాగా చదివించేందుకు జగనన్న గోరుముద్దు పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. 44.50 లక్షల మంది విద్యార్థుల తల్లులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని చెప్పారు.

**గోరుముద్దు కోసమే రూ.1600 కోట్లు ఖర్చు**

అమ్మ ఒడి పథకం ద్వారా 85 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందని సీఎం జగన్ తెలిపారు. అమ్మఒడి పథకం క్రింద ఏడాదికీ రూ.6,500 కోట్లు కేటాయించామని తెలిపారు. జగనన్న గోరు ముద్ద పథకాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక యాప్ రూపొందించామని చెప్పారు. విద్యార్థులకు విద్యాకానుక, తల్లులకు అమ్మ ఒడి పథకాలను తీసుకువచ్చామని.. గోరుముద్దు కోసమే రూ.1600 కోట్లు ఖర్చు చేస్తున్నామని

తరువాయి 2లో..

## రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవ్యవస్థది కీలక పాత్ర

**: జస్టిస్ ఎన్.వి.రమణ**



దిల్లీ: న్యాయవ్యవస్థను పరిరక్షించడంలో న్యాయమూర్తులకు న్యాయవాదులు సహకరించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ కోరారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఉద్దేశపూర్వక దాడుల నుంచి న్యాయవ్యవస్థను రక్షించుకోవాల్సిన బాధ్యత న్యాయవాదులదే అని తెలిపారు. న్యాయవ్యవస్థ అనే కుటుంబంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు సభ్యులని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే రాజ్యాంగ మూలసూత్రమని.. న్యాయవాద వృత్తి చాలా పవిత్రమైనదని గుర్తు చేశారు. నిజం వైపు నిర్భయంగా నిలబడటం సహా తప్పును అంతే స్థాయిలో ఖండించాలన్నారు. రాజ్యాంగ మూల సూత్రాలు అర్థం చేసుకొని ముందుకు వెళ్లేలా ప్రతిజ్ఞ చేద్దామని సూచించారు. ఎందరో న్యాయవాదులు దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని.. రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం అంటే వారికి నివాళి అర్పించినట్లే అని సీజేఐ అన్నారు.

నేడు ఆన్‌లైన్ లో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు విడుదల — వార్త 8లో

బీసీల అభ్యున్నతి సీఎం జగన్ తోనే సాధ్యం - సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన లీగల్ సెల్ అధ్యక్షులు కరణం కృష్ణ — వార్త 4లో

సచివాలయంలోని కార్యదర్శులు అందరూ ఒక యూనిటీగా పనిచేయాలి — వార్త 2లో

## రాష్ట్ర సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాం

### ఎంపీ విజయసాయిరెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షత వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసింది. ఈ భేటీలో త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ జరిగింది. భేటీ అనంతరం వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ వి. విజయసాయిరెడ్డి మీడియాతో మట్లాడుతూ.. రాష్ట్ర సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామని తెలిపారు. సమావేశాల్లో పలు అంశాలపై ఎలా స్పందించాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. తాము ఏ కూటమిలో లేమని, తమది ప్రజల కూటమి అని సీఎం జగన్ చెప్పారని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రతిష్టను నిలబెట్టేలా పార్లమెంటులో వ్యవహరించాలని సీఎం జగన్ సూచించారని తెలిపారు. పోలవరం నిర్మాణ ఖర్చు రూ. 55 వేల కోట్లు ఆమోదం పొందేలా కృషి చేస్తామని విజయసాయిరెడ్డి తెలిపారు. జాతీయ ప్రాజెక్టులో సాగునీరు, విద్యుత్ కలిపి చూడాలని కొరతామని, జోనల్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి లేవనెత్తిన 6 అంశాలు పార్లమెంట్‌లో గళమెత్తుతామని చెప్పారు. ఆహార భద్రత చట్టం ద్వారా ఏపీకి అన్యాయం జరుగుతోందని, దాన్ని ఉభయసభల్లో లేవనెత్తుతామని.. తెలంగాణా

తరువాయి 2లో..

## ప్రభుత్వాలకు దిశా నిర్ధేశం చేసేది రాజ్యాంగం

### గీతం న్యాయ దినోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయవాది

సాగర్‌నగర్ అమరావతి (విజయభాను న్యూస్) : ప్రపంచంలో కెల్లా భారత రాజ్యంగం అత్యుత్తమమైనదని, ప్రభుత్వాలకు దిశా నిర్ధేశం చేసేది రాజ్యంగమేనని సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది సంజయ్ దివాకర్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం మరియు న్యాయదినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ లా శుక్రవారం తేది:26-11-2021న ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశ ప్రజలకు సమన్యాయం అందించడంతో పాటు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ఆధునిక భారత నిర్మాణానికి రాజ్యాంగం ఎంతో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్రానికి ముందు దేశ ప్రజలకు మనుషులుగా చూసే పరిస్థితి కూడా ఉండేదికాదని, తెల్లవారికి బానిసలుగా ఉంటూ కనీస హక్కులు కూడా అనుభవించని భారతీయులకు స్వాతంత్ర్యం తరువాత అతి తక్కువ కాలంలో రాజ్యాంగ నిర్మాతలు తరతరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని

తరువాయి 2లో..





ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఇతర అభ్యర్థులు పోటీలో లేనందున ఏకగ్రీవంగా ఎన్నికైన వై.ఎస్.ఆర్.సి.పి అభ్యర్థులు చెన్నుబోయిన శ్రీనివాసరావు (వంశీకృష్ణ శ్రీనివాస్) వరుదు కళ్యాణి లకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం .వేణుగోపాల రెడ్డి ఫారం - 24 సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీలేనందున పైన తెలియజేసిన అభ్యర్థులు గెలుపొందినట్లు ప్రకటించారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో శుక్రవారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ . డా.ఎ.మల్లిఖార్జున భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహేబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రఫటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత దేశ రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని ఆమోదించి 72 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా ఆ మహానుభావుని స్మరించుకుంటూ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సారద్యంలో దేశ పౌరులందరికి సామాజిక న్యాయాన్ని అందించేందుకు పలువురు మేధావులు రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని వారందరిని ఈ రోజు స్మరించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజ్యాంగ దినోత్సవం లో భాగంగా జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో భారత రాజ్యాంగం ప్రస్తావన (ప్రీయాంబుల్) చేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎం . వేణు గోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు, డి.ఆర్.ఓ.శ్రీనివాసమూర్తి, కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.





సెమి క్రిస్మస్ ఆరాధన లు ప్రారంభ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర ఇంఛార్జ్ విజయ్ సాయి రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ

# మధురవాడలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



మధురవాడ (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి ఎనలేని సేవలు అందించారని జీవీఎంసీ చీఫ్ విప్, 6వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక కొనియాడారు. 72వ భారత రాజ్యాంగ దినోత్సవం సంధర్భంగా శుక్రవారం మధురవాడలోని జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశంగా, ఒక లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా భారత్ గుర్తింపు పొందిందని ఆమె ఈసంధర్భంగా అన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఆమె అన్నారు. భావితరాలకు భారత రాజ్యాంగం గొప్పదనాన్ని, విశిష్టతను అందించాల్సిన అవసరం అందరిపైనా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలీ నియోజకవర్గ నాయకులు అవంతి సంస్థల డైరెక్టర్ శ్రావణ్ కుమార్, నగరాల ఛైర్పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ. రోసి రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ అప్పలరాజు, సియ్యద్రి కనకరాజు, ఈఎన్ఎస్ చంద్రరావు, పోతిన ఎల్లాజి, పోతిన రమణ, పోతిన ప్రసాద్, మూర్తి బాబు, పిళ్ళా రమణ, గుంటబోయిన సంజీవ్, లోహిత్ మంచు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో 6 వ వార్డ్ పీఎంపాలెం ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, గొల్లంగి ఆనందబాబు, పిన్నింటి రాంబాబు, సర్వదేవుళ్ల తదితరులు పాల్గున్నారు.

## సచివాలయంలోని కార్యదర్శులు అందరూ ఒక యూనిటీగా పనిచేయాలి

*- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ*



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సచివాలయంలోని కార్యదర్శులు అందరూ ఒక యూనిట్ గా పనిచేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం ఆయన 5వ జోన్ 42వ వార్డు పరిధిలోని అక్కయ్యపాలెంలో 241, 42, 43 సచివాలయాలను సందర్శించి కార్యదర్శుల బయోమెట్రిక్ హాజర్, మూమెంట్ రిజిస్టరు, డైరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అవుట్-రీచ్ ప్రోగ్రాంకు కార్యదర్శులు అందరూ వెళ్తున్నారా, అక్కడికి వెళ్లి ప్రజలకు ఏం చెబుతున్నారని ప్రత్యేక కార్యదర్శిని అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ పథకం గురించి కార్యదర్శులు అందరూ అవగాహన చేసుకుని ప్రజలకు తెలియజేసే విధంగా ఉండాలని, అత్యవసర సమయాల్లో ఉపయోగించే ఫోన్ నెంబర్లు కూడా కార్యదర్శిలందరూ బాగా తెలుసుకొని అడిగిన వెంటనేచెప్పగలిగే విధంగా ఉండాలని, వాటి గురించి ప్రజలకు పూర్తిగా వివరించాలని తెలియజేశారు. అవుట్-రీచ్ ప్రోగ్రాంకి వెళ్ళినప్పుడు ప్రజలకు పథకాలు గూర్చి తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం మీకు మేము తోడుగా ఉంటామని అన్నివేళలా అందుబాటులో ఉంటామని మీకు ఏ అవసరమైనా తెలియజేయాలన్నారు. అవుట్-రీచ్ ప్రోగ్రాంనకు

వెళ్ళినప్పుడు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్ని గంటలు ఏ వీధిలో ఉండాలి అని ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని అదే విధంగా వెళ్లాలని ఆదేశించారు. ఈ యాక్షన్ ప్లాన్ అందరు జోనల్ కమిషనర్లు విధిగా తయారు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

# 1949 నవంబరు 26న రాజ్యాంగ పరిషత్, రాజ్యాంగ రచనను పూర్తి చేసింది



కంచరపాలెం (విజయభాను న్యూస్) : రాజ్యగం విలువలని అందులో ఉన్న ప్రముఖ్యతని ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని డిస్ట్రిక్ట్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమాన్ కె కె వీ డి కృష్ణ విద్యార్థులకు, బ బడుగు ,బలహీన వర్గాలకు సంఘ సేవకులకు ఈ సందర్భంగా చట్టలపై అవగాహన కల్పించారు. చట్టం అందరికి ఒక్కటే .ఆర్థికంగా వెనుకబడిన వారికోసము ప్రభుత్వం ప్లీడర్ ని వారి తరుపున కేసును వాదించే అవకాశం ఉన్నది అని గుర్తు చేసారు. ఈ కారిక్రములో పాల్గొన్న కన్స్యూమర్ రైట్స్ ఛైర్మన్ కోనడా సుదర్శన్ గారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కావున పాఠ్యఅంశాలలో చట్టాల పై సిలబస్ ను జతపరిస్తే బాగుంటుందని అభిప్రాయపడరు. అదే విందంగా కారిక్రమములో పాల్గొన్న వైస్సార్సీపీ 57వార్డ్ కార్పొరేటర్ ముర్రు వాణి గారు తన వార్డ్ వాలంటీర్ ద్వారా తమ గ్రామములో ఉన్నవారికి చట్టలపై అవగాహన కల్పిస్తానని చెప్పారు. టీడీపీ 54 వార్డ్ టీడీపీ ప్రెసిడెంట్ కార్తీక్ కుట్ట యువతీ చట్టాలపై అవగాహన చాల అవసరం అని తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా తేలియజేశారు.

# శోభాయమానంగా శ్రీ గౌరీ పరమశ్వరుల సారె ఊరేగింపు

**- పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళామణులు**

**- కాళ్లవారి తోట పరిసర ప్రాంతీయ గవరల సారె సంబరం**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శంకర మఠం రోడ్డు సమీపంలోని రామకృష్ణ నగర్ లో శు క్రవారం శ్రీ గౌరీ పరమేశ్వరుల సారె సంబరం వేడుకగ జరిగింది. సుమారు అయిదు వందల మంది మహిళలు కాళ్ల వారి తోట వీధి రామకృష్ణ నగర్ ఈశ్వర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వీట్లతో కూడిన సారెతో ఉదయం 10గంటలకు బయలు దేరారు. శంఖువాని పాలెం., ఎన్ టి కాలేజీ రోడ్డు., అక్కయ్య పాలెం మెయిన్ రోడ్డు మీదుగా జగ్గారావు బ్రిడ్జి వద్ద నెలకొల్పిఉన్న గౌరీ పరమేశ్వరుల మండపానికి చేరుకున్నారు. మహిళలు తాము శిరస్సున ఉంచి తీసుకు వచ్చిన పసుపు కుంకుమలూ చీరలు జాకెట్టు లతో పాటూ పిండి వంటలూ స్వీట్ లు తదితరాలను గౌరీ పరమేశ్వరులకు సమర్పించుకున్నారు. ఘణంగ మొక్కుబడులు తీర్చుకున్నారు.

ఈశ్వర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కాళ్ల సూర్య ప్రకాష్, కార్యదర్శి బొడ్డేటి అప్పారావు ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇక్కడి 26వ వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణితో పాటూ గ్రామ సంఘ సభ్యులు కొణతాల సూర్యనారాయణ. కాళ్ల కృష్ణ అప్పారావు, కొణతాల రేవతి రావు, కాళ్ల చిన్న ప్రకాష్, బొడ్డేటి రమణాజీ, పెంటకోట శ్యాం, మల్ల అరుణ్ ప్రతాప్, కాళ్ల మహాలక్ష్మి, కాళ్ల పైడిరాజు.మాదేటి రాంబాయి., భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## 'ఒకటో తరగతితో బీజం వేస్తే.. 20 ఏళ్ల తర్వాత పోటీ పరీక్షలకు సిద్ధం'

తెలిపారు. 2 ఏళ్ల కాలంలో అమ్మఒడి పథకానికి రూ.13,023కోట్లు కేటాయించామని చెప్పారు. అమ్మఒడి ద్వారా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నారు. గతంలో చదువుకునే స్థాయి నుంచి చదువుకొనే స్థాయికి తెచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం చదువును కొనుక్కునే పరిస్థితి తెచ్చిందని, ప్రభుత్వం స్కూళ్లను నిర్వీర్యం చేసి ప్రైవేట్‌కు పట్టం కట్టారని సీఎం జగన్ అన్నారు.

**నాడు-నేడుతో విద్యారంగంలో సమూల మార్పులు**

నాడు-నేడుతో విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొచ్చామని సీఎం జగన్ తెలిపారు. నాడు-నేడుతో 57,189 ప్రభుత్వ స్కూళ్ల అభివృద్ధి జరిగిందని సీఎం అన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో కూడా మార్పులు రావాలని తెలిపారు. పెద్ద చదువులు చదివే పిల్లలకు జగనన్న దీవెన ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తున్నామని చెప్పారు. జగనన్న వసతి దీవెన ద్వారా విద్యార్థులకు మెస్ ఛార్జీలు చెల్లిస్తున్నామని సీఎం తెలిపారు.

1వ తరగతి నుంచి డిగ్రీ వరకు కరిక్యులమ్‌లో మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అమ్మఒడి తీసుకోని విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని తెలిపారు. ఎయిడెడ్ విద్యాసంస్థ యాజమాన్యాలకు మంచి జరగాలన్నారు. గత 20 ఏళ్లుగా ఎయిడెడ్ టీచర్ పోస్టులు భర్తీ చేయటంలేదని అన్నారు. ఎయిడెడ్ సంస్థలకు మంచి చేసేందుకు ఆపన్న హస్తం అందిస్తున్నామని తెలిపారు. ఎయిడెడ్ విద్యాసంస్థలపై విపక్షం దుష్ప్రచారం చేస్తోందని సీఎం జగన్ అన్నారు. విద్యావిధాన్ని బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వం బలవంత పెట్టదని చెప్పారు. నిర్ణయం తీసుకునే అవకాశం ఆయా విద్యాసంస్థలకే ఇచ్చామని తెలిపారు. చదువే అసలైన ఆస్తి.. చదువే అసలైన సంపద అని సీఎం జగన్ తెలిపారు.

# రాష్ట్ర సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాం

నుంచి ఏపీకి రావాల్సిన విద్యుత్ బకాయిలు వచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. వరద బాధితులకు తాత్కాలికంగా రూ.1000 కోట్లు కావాలని సీఎం జగన్ కోరారని పార్లమెంటులో ఈ అంశంపై మాట్లాడతామని తెలిపారు. బీసీ జనగణన అసెంబ్లీలో తీర్మానం ంచేశామని, దాన్ని కూడా కేంద్రంతో ప్రస్తావిస్తామని విజయసాయిరెడ్డి చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని, దాన్ని లాభాల్లోకి తెచ్చేందుకు గట్టిగా కృషి చేస్తామని అన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కోసం రూ.30 వేల కోట్ల కోసం పోరాడతామని, ప్రత్యేక హెూదా కోసం నిరంతరం పోరాడుతున్నాని చెప్పారు. ప్రత్యేక హెూదా వచ్చే వరకు తమ పోరాటం ఆగదని ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు.

# ప్రభుత్వాలకు దిశా నిర్ధేశం చేసేది రాజ్యాంగం



అందించారని తెలిపారు. రాజ్యంగంలోని ప్రవేశిక మొత్తం రాజ్యాంగానికి ఆత్మవంటిదని అందులో ప్రతి పదం ఎంతో విలువైనదని ఆయన పేర్కొన్నారు. కాలానుగుణంగా రాజ్యాంగంలో మార్పులు చేసుకునే వెసులు బాటును రాజ్యాంగ నిర్మాతలు కల్పించారని తెలిపారు. అందుకే భారత రాజ్యాంగం అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందన్నారు.

గీతం స్కూల్ ఆఫ్ లా డీన్ ప్రొఫెసర్ అనితారావు మాట్లాడుతూ భవిష్యతరాలకు ఉపయోగపడేలా లోతుగా ఆలోచించి భారత రాజ్యాంగ నిర్మాణం జరిగిందని, దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు గడిచిన సంవత్సరాలలో కరదీపికగా ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞా చేయించారు. ఈ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆప్ లా సహయ ప్రొఫెసర్‌లు డాక్టర్ జె.ఉమారావు, కె.లక్ష్మీ సంధాన కర్తలుగా వ్యవహరించారు. గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గీతం స్కూల్ ఆఫ్ లా ఆవరణలోని రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు, అద్యాపకులు, నివాళులు అర్పించారు.

## 6వ తేదీన సత్యదేవుని హుండీలు లెక్కింపు



అన్నవరం (విజయభాను న్యూస్) తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం శ్రీ స్వామివారి దేవస్థానం హుండీలను సిబ్బంది తో మాస్కులు, గ్లౌజులు, శానిటైజర్స్ ను వినియోగించి బౌతిక దూరం పాటించుచూ ది.06-12-2021 మరియు 08-12-2021 న ఉదయం గం.7-30 ని॥లకు తెరచుటకు సదరు సొమ్మును బ్యాంకు లో జమ చేయుటకు కార్యనిర్వ హణాధికారి ఉత్తర్వుల మేరకు యావన్మంది భక్తులకు, గ్రామస్థులకు తెలియ జేయడమైనది.

# రామ్‌చరణ్ ట్రోఫీ...2021 ఆవిష్కరణ

**- రాష్ట్ర స్థాయి ప్రతిభ పోటీలకు ఆహ్వానం**

**- రాష్ట్ర, అఖిలభారత చిరంజీవి యువత, ఈవెంట్ నిర్వాహకుడు ధనుంజయ**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అఖిలభారత చిరంజీవి యువత, రాష్ట్ర చిరంజీవి యువత సంయుక్త నిర్వహణలో రాష్ట్ర స్థాయి ప్రతిభ పోటీలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డాబాగార్డెన్స్ వీజే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఈ కార్యక్రమానికి సంబంధించి 'రామ్ చరణ్ ట్రోఫీ -2021' అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఫిలిం మేకర్ సత్యానంద్ పాల్గొని ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ చిత్రం మరో మెగా హిట్ కాబోతుందని, అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుని రికార్డులు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈవెంట్ నిర్వాహకుడు, సినీనటుడు ధనుంజయ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల్లో ఔత్సాహికులు ప్రోత్సహించేందుకు క్లాసికల్ డాన్స్, వెస్ట్రన్ డాన్స్, పాటలు పోటీలు, సోలో యాక్టింగ్, షార్ట్ ఫిలిం మేకింగ్, బాడీ బిల్డింగ్, ఆరు విభాగాలలో పోటీలకు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈనెల 26వ తేదీ వరకు ఆడిషన్స్ కు ఆహ్వానిస్తున్నామని, గెలుపొందిన విజేతలకు 19వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రముఖ అతిథుల చేతుల మీదగా విశాఖ వుడా చిల్డ్రన్స్ ఎరీనా ఆడిటోరియంలో రామ్ చరణ్ ట్రోఫీతో పాటు క్యాష్ ప్రైస్ అందిస్తున్నామని చెప్పారు. జాతీయ జర్నలిస్టుల సంఘము కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టు ల ఫోరమ్ అద్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని నిర్వాహకుల తో కలిసి ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన ఆర్ ఆర్ చిత్రం జనవరి 7వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతున్న



సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. నిర్వాహకులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో క్లాసికల్ డాన్స్ అరుణ సాయికుమార్, వెస్ట్రన్ డాన్స్ ప్రతినిధి సుదర్శన్, పాటల పోటీలు నాగలక్ష్మి, సోలో యాక్టింగ్ భాస్కరాచారి, షార్ట్ ఫిలిం మేకింగ్ యాదవ్ కుమార్, బాడీ బిల్డింగ్ కిలాని గణేష్ లు జడ్జీలుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

# ఇగ్నోలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- నవంబరు 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవం
- దేశవ్యాప్తంగా అన్ని ఇగ్నో కేంద్రాలలో వేడుకలు
- ఉద్యోగులు, విద్యార్థులచేత రాజ్యాంగ పీఠిక పఠనం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) ఈరోజు నవంబరు 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొంది. భారత రాజ్యాంగం ప్రకటింపబడి నేటికి 72 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాయి. ఈ సందర్భంగా ఎం.వి.పి. కొలనీ లోని ఇగ్నో ప్రాంతీయ కేంద్ర కార్యాలయంలో ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు ఆధ్వర్యంలో ఒక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆఅంబేద్కర్? చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. తరువాత డా. ధర్మారావు ఇగ్నో ఉద్యోగులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన రాజ్యాంగంగా పేరెన్నికగన్న మన భారత రాజ్యాంగాన్ని, ఆ రాజ్యాంగ పీఠికలోని స్ఫూర్తిని యధాతథంగా దేశంలో అమలు పరచగల్గిననాడే ఈ దేశం అన్ని విధాల అభివృద్ధి చెందగలుగుతుందని, ఆ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్గించే ఘటనల్ని, కార్యక్రమాల్ని ప్రజలందరూ తిరస్కరించి రాజ్యాంగ పీఠికలో పొందుపర్చబడిన ప్రతీ అంశాన్ని మనసా వాచా కర్మేణా గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను ఉద్యోగులందరిచేతా చదివించారు. అలాగే పీఠికను బ్యానర్లుగా ముద్రించి విద్యార్థులు, సందర్శకులు, ఇతర ప్రజల కోసం కార్యాలయ ఆవరణలోనూ, కార్యాలయం చుట్టు పక్కలా ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ రిజిస్ట్రారు ఏ.ఎల్.పి.రావు, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింహగిరి పై రెండవ విడత నృసింహ దీక్షలు ప్రారంభం



సింహాచలం (విజయభాను న్యూస్) : సింహగిరి పైశ్రీ శ్రీ శ్రీ నరసింహ స్వామి వారి ద్వా త్రింశతి (32 రోజుల) నృసింహ దీక్షలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ దీక్షలు తీసుకునేందుకు సుమారు 200 మంది భక్తులకు దీక్ష దారులకు సింహగిరిపై మాలధారణ కార్యక్రమాన్ని దేవస్థానం వైదిక అధికారవర్గాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఉదయము తొమ్మిది గంటల నుంచి ఈ కార్యక్రమాన్ని సింహ గిరిపై నరసింహ మండపంలో వైభవంగా నిర్వహించారు స్వామి వారి చెంతన తులసి మాల లు ఉంచి అర్చకులు విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము నిర్వహించారు స్వామి వారి అష్టోత్తర శతనామావళి దీక్షా వర్తింప జేశారు. అనంతరము పురోహిత అలంకారి కర్రీ సీతారామాచార్యులు దీక్ష మాల ధారణ చేశారు దీక్ష తీసుకున్న వారిలో సింహాచలంనకు చెందిన పెరుమాళ్ పీఠం నిర్వాహకుడు గురుస్వామి సా నబోయిన రాజు తో పాటు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన భక్తులు విశాఖ ఏజెన్సీ కు చెందిన భక్తులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉన్నారు శ్రీ నరసింహ దీక్ష తీసుకునే వారికి దేవస్థానం తరఫున ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు సింహాచలం దేవస్థానం ఈవో తెలిపారు.

## విఘ్ననాయకుడు వినాయకుని ఆశీస్సులతో

# ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి

**కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, జివియంసి 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విఘ్ననాయకుడు వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్,జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆకాంక్షించారు.శుక్రవారం వార్డు పరిధి నేరెళ్ళకోనేరు లో వేంచేసిన సిరివినాయక దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించి బంగారు వినాయక విగ్రహాన్ని బహుకరించారు. కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ కందుల బదరీనాథ్ జన్మదినోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదఆశీర్వచనాలతో కందుల కుటుంబాన్ని దీవించారు.ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావం, దైవచింతనతో మెలగాలన్నారు.ఆధ్యాత్మికత వల్ల మానసిక శాంతి,క్రమశిక్షణ అలవడుతుందన్నారు.భగవంతుని కృపతో వార్డు ప్రజల అభిమానంతో మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తానని, దశలవారీగా వార్డు లో సమస్యలు పరిష్కరిస్తానని నాగరాజు తెలిపారు.కందుల కుటుంబం వెంట కే.రమేష్,నీలబాబు,లారా, రసూల్, విజయ,జానకి, కుమారి, దుర్గ,హేమ, ఝాన్సీ, రాజేశ్వరి, వరలక్ష్మి, వెంకటి, రోజీ, వాణి లు స్వామివారిని దర్శించుకున్నారు.

# నందమూరి కుటుంబ మహిళలపై వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన

## అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్




పాడేరు (విజయభాను న్యూస్) : అరకువేలి నియోజకవర్గ స్థాయి మహిళల ఆత్మ గౌరవన్ని కాపాడుకుందాం మహిళలపై వైసిపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాస్వామ్యన్ని కాపాడుకుందాం అనే కార్యక్రమంలో మాజీ మంత్రి కీడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో నందమూరి కుటుంబా మహిళలపై వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు చేసినా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాజీ మంత్రి కీడారి శ్రావణ్ కుమార్ అన్నారుఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం మహిళ అద్యక్షురాలు కవెర్ల పద్మ, మాడగడ ఎంపీటీసీ సోనాయి లక్ష్మి, చొంపి ఎంపిటిసి సోమెలి జానకి, ఇర్గై ఎంపిటిసి పోయా చెల్లెమ్మ, హుకుంపేట ఎంపిటిసి కొమ్మ రమ, పద్మపురం ఎంపిటిసి కిల్లో సాంఉరాం,తాడి వుట్ సర్పంచ్ సోమెలి సత్యవతి, మాజీ ఎంపిపి శెట్టి అరుణకుమారి, మాజీ వైస్ ఎంపీపీ ఆమ్మన్న, మండల ఆద్యక్షులు శెట్టిబాబురావు,సుబ్బారావు,ఆనంద్, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ సాగర సుబ్బా రావు, మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు,టీడిపి సీనియర్ నాయకులు శెట్టి అప్పాలు,బాలు, బొరిబొరి లక్ష్మి, మహేశ్వరి, సూర్య కాంతం, కళవతి,పలసి శశి భూషణ్ నాయుడు, సుబ్బారావు, చట్టు అప్పల రాజు, సుందరరావు, టీడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# రాజ్యాంగమే దేశానికి ప్రాణవాయువు

**-రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి - హెచ్ పిసిఎల్ జిఎం(హెచ్ స్ఆర్) కె.నగేష్**




ములగాడ (విజయభాను న్యూస్) : భారత దేశానికి రాజ్యాంగం ప్రాణవాయువుగా నిలుస్తోదని హెచ్ పిసిఎల్ జిఎం(హెమోర్) కె.నగేష్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహికంగా రాజ్యాంగ పీఠికను పఠించారు. నగరంలోని 23 పాఠశాలల నుంచి 15 వేల మంది వరకు విద్యార్థులు పాల్గొని రాజ్యాంగ పీఠికను ఏక కాలంలో పఠించారు.ఈ సంధర్భంగా జిఎం(హెస్ఆర్) కె.నగేష్ వర్చువల్ విధానంలో మాట్లాడుతూ యువత రాజ్యాంగ స్ఫూర్తిని అవగతం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం మనకి కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, బాధ్యతలను సైతం స్వీకరించాలన్నారు. తద్వారా దేశం సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. దశాబ్దాలు గడిచినప్పటికీ సాంకేతికంగా ఎన్ని మార్పులు జరిగినా, దేశానికి ఉపయుక్తంగా నిలచే విధంగా రాజ్యాంగాన్ని రచించిన వారందరినీ గుర్తుచేసుకోవాలన్నారు. దేశ స్వాతంత్ర్యానికి అనేక త్యాగాలను చేసిన మహనీయులను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలని సూచించారు. భారతీయ పౌరులుగా దేశ వికాసానికి, అభివృద్ధికి పునరంకితం కావాలన్నారు. దేశభక్తితో దేశ సమగ్రతకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్ పిసిఎల్ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటీఎస్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం

# పేద ప్రజలు దగ్గర వసూళ్ల చేయడం సరికాదు



పరవాడ (విజయభాను న్యూస్) : టీడీపీ అధ్యక్షులు వియ్యపుచిన్నాలి పరవాడఃఐ ఒటియస్ పేరుతో సర్కార్ ప్రభుత్వం పేద ప్రజలు దగ్గర దందా చేయడం చాలా సిగ్గు చేటుఅని మండల తెలుగుదేశంపార్టీ అద్యక్షులు వియ్యపు చిన్నా అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నకు అప్పులు దొరక్క పోవడం పేద ప్రజల దగ్గర డబ్బులు వసూళ్లు చేయడం చాలా సిగ్గు చేటు ఇలాంటి కొత్త తరహా పథకం ద్వారా ప్రజలని మోసం చేయడం చాలా దురదృష్టకరం అన్నారు.

ఈ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 82 ను రద్దు చేయాలని తెలుగు దేశం పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము అన్నారు..1983 నుండి ఎన్టీఆర్ దగ్గర నుండి మిగతా ప్రభుత్వం వారు ఇచ్చిన ఇల్లుకు మీరు ఏ ప్రాతిపదికన మీరు వసూళ్లు చేస్తున్నారు అన్నారు.. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తే ఒక్క రూపాయి కే రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని చెప్పిన ప్రభుత్వము మళ్ళీ ఇప్పుడు ప్రజలు దగ్గర డబ్బులు వసూళ్లు చేయడం ఏంటి. పేద ప్రజలు అని ప్రభుత్వం కాలనీ ఇల్లు ఇస్తే మీరు వచ్చి వసూళ్లు చేయడం చాలా దారుణంగా ఉందని ఇప్పుడు డబ్బులు దండుకుంటున్నారు అని ఎద్దేవా చేసారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన వెంటనే హక్కు పత్రాలు , జారీ చేస్తాం అని చెప్పి ప్రజలు కి మాయ మాటలు చెప్పి ప్రజలు అందరి చేత ఓట్లు వేయించుకున్నారు అన్నారు... ఇప్పటికే ప్రజలు నిత్యఅవసర సరుకులు, ఇసుక, పెట్రోల్, మద్యం ,డీజిల్, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ చార్జీలు రేట్లు విపరీతము గా పెంచి, ప్రజల కష్టాన్ని దోచుకు తింటున్నారు అని దుయ్యబెట్టారు.

మీరు చేసిన అభివృద్ధి ఎక్కడైనా ఉంది అంటే ఏమీ లేదు... ఇకనైనా ఈ ప్రభుత్వం ప్రజలు కష్టాలను గుర్తించి అడ్డగోలుగా ఓటిఎస్ పేరుతో వసూళ్లు దందా కు అవకాశం కలిపించిన జీవో ను రద్దు చేయాలని, పేద ప్రజలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని వియ్యపుచిన్నా డిమాండ్ చేశారు.

# ఘనంగా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం



దేవరాపల్లి (విజయభాను న్యూస్) :రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని గ్రామ గ్రామాన, పాఠశాలలో ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ లో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. రమణ విద్యార్థుల్లో భారత రాజ్యాంగ ఆవశ్యకతను పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో ప్రథమ స్థానం గెలుపొందిన వారికి తహశీల్దార్ జె. రమేష్ బాబు చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే ఏ.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బడుగు, బలహీన పేద ప్రజల కోసం అనేక సంస్కరణలు తీసుకు వచ్చి ఎంతో మేధాశక్తితో ఆనాడు రాజ్యాంగాన్ని రచించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి అంబేద్కర్ కాలనీ వార్డ్ మెంబర్ కాటపల్లి సృజన, ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయుల బృందం ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఘనంగా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపారు.

# హెరిటేజ్ పశుదాణాతో పాల దిగుబడి

**డెయిరీ జోనల్ మేనేజర్ వి.దివాకర్ రావు**




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పాడిరైతులు హెరిటేజ్ పశు దాణా వినియోగించి మంచి పాల దిగుబడి పొందాలని హెరిటేజ్ డెయిరీ జోనల్ మేనేజర్ వి దివాకర్ రావు అన్నారు . శుక్రవారం పిఎన్ఆర్ పేట ప్లాంటు వద్ద పాడిరైతులకు పశు పోషణ యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సుపై నిర్వహిం చారు. ఈ సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పశువులకు ఫీడ్ సప్లిమెంట్స్ అందిస్తూ అవి ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం ఆయన చేతులు మీదుగా హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేసే పాడిరైతులు మృతి చెందడంతో ఆ కుటుంబానికి రూ.4 లక్షల చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇన్చార్జ్ పి నాగ అప్పారావు, హెరిటేజ్ ఫార్మర్ టెస్ట్ హెడ్ ఎ శ్రీనివాసరావు, హెరిటేజ్ న్యూట్రి నెట్ జిమ్ నాగరాజు, వైద్యులు బాలకృష్ణ, అచ్యుతాపురం శాఖ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు, పాలసేకరణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని

# వాలంటిర్లు మానవహారం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ బి.వి శ్రీనివాసరావు రాజ్యాంగ విశిష్ఠత ను ఎన్ఎస్ఎస్ వాలంటీ ర్లకు తెలిపారు. అనంతరం వాలంటిర్లు పుర వీధుల్లో ర్యాలీని నిర్వహించి మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు పి వేణుగోపాల్, కె.ప్రసాద్ రావు మరియు కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## టెక్నాలజీ ప్రధాన సాధనం

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ఏర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది. యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమయిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్థాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.

ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ట్కస్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేక పోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించుకోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొం దరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.

## గోపాలపట్నం బాలికోన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



గోపాలపట్నం (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగ 72వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు గోపాలపట్నంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెప్సిబా మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత దేశానికే సొంతమన్నారు. భవిష్యత్ తరాలకు కూడా అనువుగా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ గొప్పతనాన్ని కొనియాడారు.

పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు కోమలి భారత రాజ్యాంగ రచనాక్రమం, ప్రధానాంశాల్ని వివరించారు. ఆమె నేతృత్వంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక లక్ష దీపార్చన జయప్రదం చేయండి



మధురవాడ (విజయభాను న్యూస్) : కార్తీక లక్షదీపార్చన కార్యక్రమాన్ని భక్తులు జయప్రదం చేసి మహా శివుని ఆశీస్సులు పొందాలని మహా విశాఖ 6వార్డ్ పరిధి పీఎంపాలెం లోని షిరిడి సాయి పద్మసాయి ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఉత్తరాంధ్రలో ఎక్కడ లేని విధంగా 108 శివలింగములు మరియు 108 నాగబంధములు ప్రతిష్టించబడి నిత్యం భక్తుల స్వహస్తములచే పూజలు, అభిషేకములు అందుకుంటున్న యండ్ల మల్లేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 28 తేదీ ఆదివారం సాయంకాలం నిర్వహించనున్న కార్తీక లక్షదీపార్చన కార్యక్రమంలో భక్తులు పాల్గొనలని కోరారు.

అలాగే తేదీ డిసెంబర్ 5 ఆదివారం పోలి స్వర్గం నాడు ఉదయం 10 గం నుండి శివపార్వతుల కళ్యాణం జరుగునని అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి కార్తీక అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నామని ఓ ప్రకటన ద్వారా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ తెలిపారు.

## బీసీల అభ్యున్నతి సీఎం జగన్ తోనే సాధ్యం

*- సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన లీగల్ సెల్ అధ్యక్షులు కరణం కృష్ణ*



సీతమ్మధార (విజయభాను న్యూస్) : బీసీల అభ్యున్నతి మరింత అవసరమని భావించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు, బీసీల జనగణన చేయాలని శాసనసభలో తీర్మానం ?చేసి కేంద్రానికి పంపనున్నారు. దశాబ్దాల తరబడి ఎదురుచూస్తున్న బీసీల ఆకాంక్షలు నెరవేరే ఈ శు భ తరుణంలో విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హోమం



అన్నవరం (విజయభాను న్యూస్) తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ,చిట్టెం.వాసు,చిట్టెం.నగేష్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది,భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

## ఈనెల 29న శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

*- ఉదయం లక్షకుంకుమార్చన - భక్తులు వర్చువల్ గా పాల్గొనే అవకాశం*



తిరుపతి (విజయభాను న్యూస్) : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 30 నుండి డిసెంబరు 8వ తేదీ వరకు ఏకాంతంగా జరుగనున్న వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలకు నవంబరు 29వ తేదీ అంకురార్పణ జరుగనుంది. ఈ సందర్భంగా ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు లక్షకుంకుమార్చన నిర్వహిస్తారు. భక్తులు వర్చువల్ గా ఈ సేవలో పాల్గొనేందుకు టీటీడీ అవకాశం కల్పించింది. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల నడుమ పుణ్యాహవచనం, రక్షాబంధనం, సేనాధిపతి ఉత్సవం, యాగశాలలో అంకురార్పణ కార్యక్రమాలు చేపడతారు.

**నవంబరు 30న ధ్వజారోహణం :**

ఆలయంలో నవంబరు 30న ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు ధ్వజస్థంభ తిరుమంజనం, అలంకారం, ఉదయం 9.45 నుండి 10 గంటల నడుమ ధనుర్లగ్నంలో ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు అమ్మవారు వాహనమండపంలో వివిధ వాహనలపై దర్శనమిస్తారు.

**వాహనసేవల వివరాలు :**

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 30-11-2021 | ధ్వజారోహణం | చిన్నశేషవాహనం |
| 01-12-2021 | పెద్దశేషవాహనం | హంసవాహనం |
| 02-12-2021 | ముత్యపుపందిరి వాహనం | సింహవాహనం |
| 03-12-2021 | కల్పవృక్ష వాహనం | హనుమంతవాహనం |
| 04-12-2021 | పల్లకీ ఉత్సవం - | వసంతోత్సవం, గజవాహనం |
| 05-12-2021 | సర్వభూపాల వాహనం - సాయంత్రం స్వర్ణరథం బదులు సర్వభూపాలవాహనం, రాత్రి -గరుడవాహనం | |
| 06-12-2021 | సూర్యప్రభ వాహనం | చంద్రప్రభ వాహనం |
| 07-12-2021 | రథోత్సవం బదులు సర్వభూపాల వాహనం - అశ్వ వాహనం | |
| 08-12-2021 | పంచమితీర్థం(వాహనమండపంలో) - ధ్వజావరోహణం. | |


## వంటావార్పు కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన తిప్పల దేవన్‌రెడ్డి



గాజువాక (విజయభాను న్యూస్) స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ కు వ్యతిరేకంగా ఉక్కు పరిరక్షణ పోరాట సంఘం పిలుపు మేరకు కూర్మన్న పాలెం జంక్షన్ లో ఉక్కు నిర్వాసితుల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన వంటావార్పు కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపి స్టీల్ ప్లాంట్ ఉద్యమకారులుతో కలిసి భోజనం చేశారు. అనంతరం దేవన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో అన్ని వార్డుల్లో త్వరలో వంటావార్పు కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ఆగేవారకు ఈ పోరాటం చెయ్యాలని మావైసీపీ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి మద్దతు ఎప్పుడు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ వంటావార్పు కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ పల్లా చిన్న తల్లి, కోమటి శ్రీను, బొడ్డ గోవింద్, ముద్దపు దామోదర్ చిత్రడా రమణ, దుగ్గపు దానప్పలు బొండా గోవిందా రాజులు, ప్రగడ రాము,అఖిల పక్ష యూనియన్ నాయకులు అయోధ్య రామయ్య, వరసాల శ్రీనివాసరావు, గంధం వెంకటరావు, మస్తానప్ప, వడ్లపూడి కూర్మన్న పాలెం నిర్వాసితులు, వైసీపీ పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా విశాఖ మరో ఘనత, సుస్థిరాభివృద్ధిలో దేశంలో 18వ స్థానం

- కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చిన ఏకైన రాష్ట్రం ఏపి
- చంద్రబాబు మేకతోలు కప్పుకున్న తోడేలు
- వరద ప్రాంతాల పర్యాటక స్వీయ ఓదార్పు యాత్రగా మార్చిన బాబు
- దేశంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సదుపాయాల అభివృద్ధికి ఏబిడితో ఒప్పందం
- ఇక సకాలంలో ఉపాధి బకాయిలు చెల్లింపులు
- రాజ్యాంగ స్ఫూర్తితోనే ఉత్తమ పౌరులుగా భారతీయులు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖ నగరం మరో ఘణత సాధించింది. నీతి అయోగ్ వెల్లఢించిన పట్టణ ప్రాంతాల సుస్థిరాభివృద్ధి సూచికలో విశాఖపట్నం రాష్ట్రంలో టాప్ ర్యాంకు కైవసం చేసుకోవడంతో పాటు జాతీయ స్థాయిలో 18వ ర్యాంకు సాదించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కోన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లఢించారు. ఎంతో అభివృద్ధి చెందిన హైదరాబాద్ నగరాన్ని సైతం వెనక్కి నెట్టి విశాఖపట్నం ఈ ఘణత సాధించడం మిక్కిలి సంతోషించే విషయమని అన్నారు. 12 విభాగాల్లో 60% పైగా మార్కులు సాధించి విశాఖ ఈ ర్యాంకు సొంతం చేసుకుందని అన్నారు. కోవిడ్ వైద్యం కోసం ప్రజలు ఆర్ధికంగా ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో ఏ రాష్ట్రం చేయని విధంగా ఈ వ్యాధిని ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చిన ఏకైన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. కోవిడ్ నుండి తేరుకున్న అనంతరం వచ్చే బ్లాక్ ఫంగస్ లాంటి వ్యాధులను కూడా ఆరోగ్యశ్రీలో చేర్చి కష్టకాలంలో ప్రజలకు వ ు ు ఖ ్య వ ు ం త్రి అండగా నిలిచారని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు రూ10 లక్షల ఆర్ధిక సాయం చేసి వారి భవిష్యత్ కు భరోసా కల్పించారని గుర్తుచేసారు. మేకతోలు కప్పుకున్న చంద్రబాబుకు ఆలోచనలన్నీ విషపూరితంగానే ఉంటాయని, ఎంత ప్రయత్నించినా అసలు రూపం బయటపడిపోతుందని అన్నారు. అధికారపీఠం దూరం చేసిన జగన్మోహన్ రెడ్డిపై విషం కక్కడం ఇది మెదటిసారేం కాదని అన్నారు. చివరకు తనను ఓడించిన ప్రజలు సైతం నాశనమైపోవాలని శాపనార్థాలు పెట్టే ఉన్మాద మనస్తత్వం బాబుదని అన్నారు. వరద ప్రాంతాల పర్యటనను స్వీయ ఓదార్పు యాత్రగా మార్చిన ఘణుడు చంద్రబాబని నష్టపోయిన రైతుల గురించో, బాధితుల గురించో మాట్లాడుతాడనుకుంటే మళ్ళీ అదేపాటు పాడుతున్నాడని అన్నారు. రాజకీయాల్లో లేని తన భార్యను అవమానించారట.అసెంబ్లీలో ఎవరూ ఆమె గురించి ప్రస్థావించకపోయినా తన పరువు తానే తీసుకుంటున్నాడని అన్నారు. చంద్రబాబు వరద బాధితులకు పరామర్శించడానికి వెల్లాడా లేక ఎలక్షన్ ప్రచారానికి వెల్లాడా అన్నిది అర్దం కావడం లేదని కుక్కపిల్ల, సబ్బుబిల్ల, అగ్గిపుల్ల ఇలా అన్నింటికీ తన రాజకీయాలకు వాడేస్తున్నాడని అన్నారు. వరద సమయంలో ఈ బురద రాజకీయాలేంటని అన్నారు. తుఫాన్ కంట్రోల్ చేసానని, సీమ వరదలు మానవ తప్పిదమని, తాను ఏడిస్తే ఎవరూ పట్టించుకోవట్లేదని, తన బాధ ప్రపంచ బాధని చెప్పుకొస్తున్న చంద్రబాబు కుప్పం దెబ్బకు కకలావికలమయ్యాడని అన్నారు. అధికారంలోని వచ్చిన వెంటనే సమస్యల్నీ పరిష్కరించేస్తానని చెబుతున్న బాబు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి చేసిందేంటని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారని అన్నారు. దేశంలో ప్రాథమిన ఆరోగ్య సంరక్షణ సదుపాయలు మెరుగుపనిచేందుకు భారత ప్రబుత్వం మరియు ఎడిబి (ఆసియన్ బ్యాంక్ ఆప్ డవలప్మెంట్) 300 మిలియన్ డాలర్ల లోన్ కోసం ఒప్పందం కుదర్చుకున్నాయని ఇది ఆహ్వానించదగ్గ పరాణామమని అన్నారు. కోవిడ్ అనంతరం భారతదేశ ఆర్దిక వ్యవస్థ క్రమంగా పూర్వపు స్థితికి చేరుకుంటున్నతరుణంలో ఇటువంటి చర్యలు ఎంతైనా అవసరమని అన్నారు. జాతీయ ఉపాది హామీ పథకానికి సంబందించి వేతనాలు, మెటీరియల్ కాంపోనెంట్ చెల్లింపులు సకాలంలో కేటాయించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం మరోమారు స్పష్టం చేసిందని అన్నారు. ఇది ఉపాది మామీ లబ్దిదారులకు శుభవార్తని అన్నారు. కోవిడ్ అనంతర పరిస్థితులు, లాక్ డౌన్, పెరిగిన నిరుద్యోగం ఫలితంగా ఉపాదిహామీ లబ్దిదారులు డిమాండ్లు దృష్టిలోపెట్టుకొని కేంద్ర ప్రబుత్వం నిర్ణయం ఆహ్వానించదగ్గదని అన్నారు.భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి మార్గదర్శి అని, దేశ పౌరులగా మనందరికి సాధికారిత కల్పించిన పవిత్ర గ్రంథమని అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భాన్ని పురష్కరించుకొని, దేశ ప్రజలను విజయసాయి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు. రాజ్యంగ స్ఫూర్తితో భారతదేశ ప్రజలు ప్రపంచం పటంలో ఉత్తమ పౌరులుగా నిలుస్తున్నారని అన్నారు.

# సింహాద్రి నాధునికి వైభవంగా నిత్యకల్యాణం

## ఘనంగా గరుడ సేవ



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం నాడు శ్రీ సింహాద్రి నాధుని నిత్య కల్యాణం అత్యంత ఘనంగా నిర్వహించారు, ఉత్సవంలో భాగంగా సింహాద్రి నాథుడు శ్రీదేవి భూదేవి అమ్మవార్లు ను అత్యంత సర్వాంగ సుందరంగా అలంకరించి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపించారు, తదుపరి స్వామివారి ఆర్జిత సేవలలో అత్యంత కీలకమైన గరుడ సేవను ఘనంగా జరిపించారు.

వేద మంత్రో చ్ఛారణల నడుమ మృదుమధుర మంగళ వాయిద్యాల నడుమ సాగిన సేవల్లో భక్తులు పాల్గొని స్వామి వారి సేవలో తరించారు.

# బీజేపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భారతీయ జనతాపార్టీ భీమిలి నియోజకవర్గం తగరపువలస మండలం అధ్యక్షురాలు శీరపు రామ లక్ష్మి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తగరపువలస కూడలిలో ఉన్నటువంటి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కురిమెళ్ళ కవిత, ఉపాధ్య క్షులు శీరపు గోవింద రావు, కార్యదర్శి పెదగాడ విజయ, రిక్కా మంగవేణి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రేఖ కరుణా రావు, మహిళా మోర్చ అధ్యక్షులు రేఖ రేణుక, సోషల్ మీడియా ఇన్చార్జ్ శీరపు ధరణి, కొప్పాక శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నాట్యం ప్రదర్శించి

## ప్రశంసా పత్రం అందుకున్న కమాక రోషిణి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శ్రీశైలం దేవస్థానం ప్రతి ఏడాది నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నిత్య కళారాధన లో విశాఖ సింహాచలం ప్రాంతానికి చెందిన ఏడేళ్ల బాలిక కూచిపూడి నాట్యం ప్రదర్శించి ప్రశంసా పత్రం అందుకుంది. భాష్యం స్కూల్ లో రెండవ తరగతి చదువుతున్న కమాక రోషిణి తల్లిదండ్రులు హేమలత, రామ్మోహన్ వారు శ్రీ నాట్య కళాంజలి సంస్థ పైడా రమ్య శ్రీ టీచర్ వద్ద కూచిపూడి నాట్యం సంవత్సరం కాలం నుంచి శిక్షణ తీసుకొని శ్రీశైలంలో దేవస్థానం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విశాఖ నుంచి వంద మందికి పైగా పాల్గొన్నారు లక్ష్మి వారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాట్య కళాకారులు ప్రదర్శించారు.



# లోకేష్ దాసాజీకి ఘన సన్మానం



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం, బొద్దపువాణిపాలెం గ్రామం లో సీనియర్ వైయెసర్సిపీ నాయకులు, మాజి జెడ్పిటిసీ బొద్దపు వెంకట రమణ-రమనమ్మా ల ఆధ్వర్యంలో ఆధ్యథ్మిక లో భాగంగా శ్రీ అమ్మ భగవాన్ దీక్ష మరియు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లోకేష్ దాసాజి సారధ్యము లో నిర్వహించారు. అనంతరం లోకేష్ దాసజీ కి సన్మానం చేసి, ప్రజలకు మస్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసీ బొద్దపు వెంకట రమణ-రమనమ్మలు,పైల పోతునాయుడు,బోండా రమేశ్ కుమార్,బొద్దపు రమణ(ఆర్మి),బొద్దపు నూకరత్నం,పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## కలిగొట్ల లో

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దేవరాపల్లి (విజయభాను న్యూస్) : రైతుల వద్ద నుండి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేసేందుకు కలిగొట్ల కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చింతు రాము అధ్యక్షతన జడ్పిటిసి కర్రీ సత్యం, బోయిలకింతాడ సర్పంచ్ మండల వై ఎస్ ఆర్ సిపి అధ్యక్షుడు బూరే బాబురావు, గ్రామ సర్పంచ్ గోర్రుపోటు సుధారాణిశారది ల ఆధ్వర్యంలో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని బయట దళారులను నమ్మి మోసపోవద్దని వారన్నారు ఈ కార్యక్రమంలో మామిడిపల్లి ఎంపీటీసీ పంచాడ సింహాచలం నాయుడు, తిమిరాం సర్పంచ్ రెడ్డి సూర్యనారాయణ, ఎంపీటీసీ రుత్తల లక్ష్మి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జివియంసి కమిషనర్ లక్ష్మిశ ను

## మర్యాదపూర్వకంగా కలిసిన నిరీక్షణరావు



గాజువాక (విజయభాను న్యూస్) : : విశాఖ మున్సిపల్ కమిషనర్ బంగ్లా వద్ద నూతన కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మిషా ని జీసీసీ మార్కె టింగ్ అసిస్టెంట్ నిరీక్షణ రావు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,కమిషనర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేసి మాట్లాడారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నీరీక్షణరావు తెలిపారు.

## పోలీసులు అదుపులో ఉన్న ముగ్గురు మావోయిస్టులను

## కోర్టుకు హాజరు పరచాలి

## ఈస్ట్ డివిజన్ కార్యదర్శి అరుణ

పాడేరు (విజయభాను న్యూస్) : పార్టీ పని మీద బయటకు వెళ్లి వస్తు నిరాయుధులుగా ఉన్న ముగ్గురు మహిళ మావోయిస్టులతో పాటు వారికి తోడుగా ఉన్న మరో మహిళా ను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారని ఈస్ట్ డివిజన్ కార్యదర్శి అరుణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు స్థానిక విలేకరులకు శుక్రవారం అరుణ పేరుతో ఒక ప్రకటన అందింది.గూడెం కొత్తవీది పోలీసు స్టేషన్ పరిధిలో కోరుకొండ ,గాలికొండ ప్రాంతం సప్పర్ల ప్రాంతంలో పని మీద బయటకు వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో,ఇన్ఫార్మర్ ఇచ్చిన పక్క సమాచారంతో ఎస్ ఐ బి పోలీసులు నిరాయుధులు గా ఉన్న కామ్రేడ్ రమే, సంగీత,దేవితో పాటు వారికి తోడుగా వచ్చిన సాధన ను అదుపులోకి తీసుకున్నారని ఆమె తెలిపారు.అదుపులోకి తీసుకున్న వారికి వెంటనే కోర్టుకు హాజరు పరచాలని ,వారికి ఎలాంటి హాని జరిగిన పోలీసులే బాధ్యత వహించాలని అరుణ ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సీపీఎం మండల కార్యదర్శిగా నీలపాల సూరిబాబు

పెద్దాపురం (విజయభాను న్యూస్) : సీపీఎం పెద్దాపురం మండల కార్యదర్శిగా నీలపాల సూరిబాబు తిరిగి ఎన్నిక య్యారు. మండల మహాసభ సూరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా కేదారి నాగు, డి.క్రాంతి కుమార్, ఉమా, ఎస్.శ్రీనివాస్ ఎన్నికయ్యారు.



## అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించిన గొలుగొండ తహశీల్దార్



అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గొలుగొండ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అంబేద్కర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్, ఆర్ఐ నర్సింగరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వరి కోతలో నిమగ్నమైన

# గిరి రైతులు



అరకులోయ (విజయభాను న్యూస్) : విశాఖ ఏజెన్సీ గత కొద్ది రోజుల తుఫాను కారణంగా వ్యవసాయ రైతులు లబోదిబోమంటూ తల పట్టుకొని వియత్నాం లో నిమగ్నమై ఉన్న వ్యవసాయ రైతులు వర్షము ఎడతెరిపి కావడంవల్ల ముమ్మరంగా వరి కోతకు నిమగ్నమయ్యారు వర్షం కారణంగా నష్టపోయిన పంటలను మనసు ఉండక ఉన్న మట్టుకి మనసాగక పొలాల వైపు వెళ్ళ వలసి వస్తుందని పాలూరు వాపోతున్నారు.

## గృహ హక్కు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

దేవరాపల్లి :మనం నివసించే ఇల్లుకు ప్రభుత్వం అతి తక్కువ ధరకు పట్టా ఇస్తుంది అందువల్ల జగనన్న సంపూర్ణ గృహ పథకం ద్వారా రిజిస్ట్రేషన్ దస్తావేజులు పొందుటకు ప్రతి గృహ హక్కు దారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాడుగుల నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి.ఎస్. అనిత అన్నారు.

## ఆదివాసీ జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావుదొర

# మరో నలుగురు విద్యార్థి సంఘం నేతలు అరెస్ట్

పాడేరు (విజయభాను న్యూస్) : లోతు౼గడ్డ ఆశ్రమ పాఠశాలప్రధానోపాధ్యాయుడుపై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ, ఐపిసి 307 హత్యా యత్నం కేసు నమోదు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు, గిరిజన ఉద్యోగ సంఘాలు శుక్రవారం విశాఖ ఏజెన్సీ బందుకు పిలుపు నివ్వ డంతో పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సులు రాకుండా రహ దారిపై రాస్తారోకో నిర్వహించ డంతో అరెస్ట్ చేసిన పోలీసులు. ..ఉద్యోగ ఉపా ద్యాయ, ప్రజా సంఘాలు అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థుల తో నిరసన తెలిపారు. అదుపులో తీసుకొన్న జె ఏ సి నాయకుల ను వెంటనే విడుదల చేయాలని కోరారు. దాడికి పాల్పడిన వారినివెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు.



## నేడు, రేపు మారేడుమిల్లి ఈస్ట్ గోదావరి జిల్లాలో

## ఛార్టర్డ్ అకౌంటెంట్ల సదస్సు

### విశాఖ శాఖ అధ్యక్షులు సిఏ.ఎస్ మురళీకృష్ణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్, విశాఖ పట్నం శాఖ ఆధ్వర్యంలో 27, 28 నవంబర్ తారీకుల్లో ఛార్టర్డ్ అకౌంటెంట్ల సదస్సు (ఆర్ ఆర్ సి) ను మారేడుమిల్లి ఈస్ట్ గోదావరి జిల్లా నందు నిర్వహిస్తున్నట్లు విశాఖ శాఖ అధ్యక్షులు సిఏ. ఎస్. మురళీ కృష్ణ తెలియచేశారు, ఈ కార్యక్రమంలో పలు సిఏ లు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, ఒంగోలు తదితర జిల్లాల నుండి పాల్గొంటున్నారు. ఈ సదస్సు లో పలు టాక్స్ అప్డేటు , కంపెనీ చట్ట సవరణలు, జి ఎస్ టి సవరణలు తదితర అంశాలపై పలువురు వక్తలు ప్రసంగిస్తారు.

ఈ సదస్సు కు జ్ఞానరంజని అనే టైటిల్ ను పేర్కొంటూ వినోదంతో కూడిన జ్ఞానాన్ని అందించే సదస్సు గా చైర్మన్ అభివర్ణించారు. ఈ రెండు రోజుల సదస్సు లో పలు సిఏ లు పాల్గొని విజ్ఞాన సంబంధ చర్చల్లో పాలు పంచుకుంటారని తెలియజేశారు.

# పి.బోనంగిలో వైద్యశిబిరం విశేష స్పందన



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము పి.బోనంగి పంచాయితీ ప్రజలు డెంగ్యూ వ్యాది లక్షణాలు ఎక్కువుగా ఉన్న విషయాన్ని గమనించిన నూతన సర్పంచ్ బండారు కల్పనా రాజశేఖర్ మరియు కార్యదర్శి విన్నపం మేరకు శుక్రవారం వాడచీపురుపల్లి పిహెచ్ సి వైద్యాదికారి డాక్టర్ కనకఅప్పారావు అద్వర్యంలో ఎఎన్ ఎమ్ అనిత వైద్యశిభరం నిర్వహించారు. ఈ వైద్యశిభరానికి విశేషస్పందన లభించింది. స్థానిక ప్రజలుకుడెంగ్యూ టెస్టులు చేసి వాటికి తగ్గ మందులును పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు డెక్క శ్రీనువాస్ మరియు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తుల..ఆకలి తీర్చడమే అదృష్టం..

### ప్రముఖ సంఘ సేవకులు, ఆధ్యాత్మికవేత్త వైసీపీ బీసీ సెల్ నాయకులు మణికుమార్

## అన్నార్తులకు.. భోజనాలు, వస్త్రాలు పంపిణీ..



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రముఖ సంఘసేవకులు, ఆధ్యాత్మికవేత్త, వైసీపీ బీసీ సెల్ నాయకులు వనపర్తి మణికుమార్ అన్నార్తుల కోసం నిర్విరామంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాల్లో.. ఈరోజు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లు, ఫుట్ పాత్ లపై జీవనం సాగించే అనాధలకు, బిచ్చగాళ్లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. భోజనం ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్ లు అందజేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే.. అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. అనాధలు, నిరుపేదలు కోసం. సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలియజేశారు. వెంకట్, కాంతారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని
# అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు న్యాయవాది మరియు జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ జె.సి. రామకృష్ణ రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో తన అడ్వకేట్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మాల మహానాడు ఎలమంచిలి అసెంబ్లీ ఇంచార్జ్ తట్టా శ్రీనివాసరావు, అనకాపల్లి మాలమహానాడు అసెంబ్లీ ఇంచార్జ్ గతాడ నాగార్జున, రాంబిల్లి మండలం మండలం అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణరాజు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని తయారు చేసి అందించారని నేటికీ 72 సంవత్సరాల క్రితం అందించారని తన రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి సమాన హక్కు సమాన అవకాశాలు కల్పించాలని ప్రజలందరికీ సమన్వయ అందేలా చట్టాలను రూపొందించేలా రాజ్యాంగం ద్వారా కల్పించారని, అజ్ఞానం వదిలి విజ్ఞాన వైపు వెళ్లాలని, అందుకు భారత రాజ్యాంగం లో సమాన అవకాశాలు కల్పించబడ్డాయి అని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ సేవలను కొనియాడారు.

# కేడిపేటలో కామ్రేడ్ మేకా సూరిబాబు వర్థంతి



నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : అమరజీవి కామ్రేడ్ మేకా సూరిబాబు 34వ వర్థంతి సభ శుక్రవారం గొలుగొండ మండలం కేడిపేటలో కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ముందుగా స్థూపం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ సూరిబాబు చేసిన పోరాటాలు, ఉద్యమాలు చాలా చాకచక్యంగా, శాంతియుతంగా నిర్వహించి విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో భూమి పోరాటాలు నిర్వహించి సుమారు 34వేల ఎకరాలను గిరిజనులకు పంచడం జరిగిందన్నారు. సూరిబాబు మరణించి 34 సంవత్సరాలు అయినా ఏజెన్సీ ప్రాంత ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా ఉన్నారన్నారు. ఏదైతే వారు ఆశించిన సమసమాజస్థాపన కోసం కమ్యూనిజం నిర్మాణం కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజలు బాగు కోసం పని చేశారో వారి ఆశయ సాధన సాధించడం కోసం ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ నిరంతరం ప్రజాపోరాటాలు నిర్వహించడం, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజాసమస్యలు పరిష్కారం కోసం ఎర్రజెండా చేతిబటిట& పోరాటాలు నిర్వహించుకోవాల్సిన అవసరం పార్టీ శ్రేణులపై ఉందన్నారు. నేటి పాలకులు వారి అధికారం కాపాడుకోవడం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారన్నారు. కొద్ది మందికి పథకాలు ఆశ చూపి ప్రజలందరినెత్తిన పన్నుల భారం వేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పథకాలు కోసం మనం ఎదురు చూస్తున్నామంటే మనం మళ్లీ భానిసత్వానికి దగ్గరవుతున్నట్లు అర్థమన్నారు. అందుకే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలన్నారు. మనకు ప్రభుత్వం పని చూపించాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని, దేశంలో దోపిడి ఉన్నత కాలం కమ్యూనిస్టు పార్టీలు ఉంటూనే ఉంటాయన్నారు. దోపిడి పాలకులను పారదోలడం కోసం అందరం కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎల్వి.రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ, మేకా సత్యనారాయణ, మేకా భాస్కరరావు పాల్గొన్నారు.

# పెద్దాపురం ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక
## - అధ్యక్షులు ఎస్ లలితాదేవి - కార్యదర్శి రొంగల అరుణ్ కుమార్




పెద్దాపురం (విజయభాను న్యూస్) : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) పెద్దాపురం మండల మహాసభ స్థానిక మహారాణి కళాశాలలో హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలు విడనాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యను మొత్తం ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయీకరణ చేయాలని చూస్తోందన్నారు నూతన విద్యా విధానం పేరుతో పేదవాడికి అందుబాటులో ఉన్న విద్యను సరుకుగా మార్చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను 3, 4, 5 తరగతులు స్థానిక హైస్కూల్లో కలుపుతాము అన్నారు. కానీ హైస్కూల్ లో ప్రాథమిక విద్యకు సంబంధించిన తరగతి గదులు, టీచర్లను ఏర్పాటు చేయకుండా వాళ్ళకి విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు.

అమ్మఒడి అందరకీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు విద్యను అందించే ఎయిడెడ్ సంస్థలను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 35, 42 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు ఎయిడ్ ను తగ్గిస్తే, నేడు జగనన్న ప్రభుత్వం ఎయిడ్ విద్యా సంస్థలు పూర్తిగా తీసివేయాలని చూస్తోందన్నారు. ఇప్పటికే మహా రాణి కళాశాల ఎయిడ్ కొనసాగించాలని విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద ఎత్తున పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సంస్థలు కూడా ఎయిడ్ కొనసాగిస్తూ లేఖ రాసే వరకు విద్యార్థులంతా ఆందోళన కొనసాగించాలని పిలుపునిచ్చారు.

కమిటీ లో మండల నాయకులు శివ, ప్రసాద్, అమృత, నమృత, ధరణి తాతారావు మనోహర్, మోహన్, ప్రవీణ్, సత్యనారాయణ, సత్య, రోజా, దీప్తి, నిహారిక, దాక్షాయిని, అక్షయ్, ఎస్కే రియాజ్, ఎస్కే గౌస్ కమిటీ సభ్యులు గా ఎన్నిక అయ్యారు. 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల పవిత్ర గ్రంథం రాజ్యాంగం
## అనంతగిరి తహశీల్దార్ వెంకట వరప్రసాద్



అనంతగిరి (విజయభాను న్యూస్) : బలహీన వర్గాల వారికి కి డాక్టర్. బీహార్ అంబేద్కర్ అందించిన ఓ పవిత్ర గ్రంథం రాజ్యాంగం అని అనంతగిరి తాహశీల్దార్ వెంకట వరప్రసాద్ అన్నారు, 72వ రాజ్యాంగ ఏర్పాటు దినోత్సవాన్ని తాహశీల్దార్ కార్యాలయంలో లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా రాజ్యాంగం ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు, అనంతరం వీఆర్వోలు రామన్నా, శంకర్రావులు,మరియూ బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ నరసింహమూర్తిలు మాట్లాడుతూ దళిత గిరిజన వర్గాల ప్రజలకు అంబేద్కర్ ప్రసాదించిన ఒక గొప్ప వరం ఈ రాజ్యాంగం అని,రాజ్యాంగం లో చట్టాలు గురించి అందరమి తెలుసుకుని అలాగే అందరికి అవగాహన కల్పించి నట్లైతే, జరుగుతున్న హత్యలు మానబంగాలు దొంగతనాలు ఇలాంటి వి కొంతవరకు అరకట్టడానికి రాజ్యాంగం ఎంతో ఉపయోగ పడుతుంది అని, స్వార్థపూరితంగా మార్పులు చేపట్టేందుకు ఎవరు ప్రయత్నించకూడదు అని సూచించారు.

ఈ కార్యక్రమంలో ...

రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మహదేవ్ సింహాచలంలు విఆర్వో లు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతరం సేవ చేస్తాం
## - ఎమ్మెల్సీలు వంశీ కృష్ణ శ్రీనివాస్, వరుదు కళ్యాణి ఏకగ్రీవం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శాసనమండలి సభ్యునిగా (ఎమ్మెల్సీ) అధికారికంగా ధ్రువీకరణ పత్రాన్ని రిటర్నింగ్ ఆఫీసర్, జేసీ వేణుగోపాల్ రెడ్డి వంశీకృష్ణ యాదవ్‌కి కలెక్టర్ వారి కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జననేత సీఎం జగన్మోహన్ రెడ్డి కి, పెద్దలు రాజ్యసభ సభ్యులు సాయిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. చట్టసభల లో విశాఖ నుంచి ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించిన సీఎంకి రుణపడి ఉంటామని అన్నారు.

ఎమ్మెల్సీగా ప్రజల తరుపున నిరంతరం ఎప్పటిలాగానే పనిచేస్తామని ఈ సందర్భంగా పలికారు.

# ఏ కమిటీని అడుగుపెట్టనివ్వం





గాజువాక : విశాఖ స్టీల్ ప్లాంట్ని 100% వ్యూహాత్మక అమ్మకం కోసం కేంద్రం నియమించిన ఏ కమిటీని అడుగుపెట్టని ఇవ్వమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు స్టీల్ యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం, పెదగంట్యాడ, తెలుగు తల్లి విగ్రహం, స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలనా భవనం కూడలిలో వంట వార్పు కార్యక్రమం చేపట్టారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. రైతు ఉద్యమం ప్రత్యేక సంచికను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను నేటి కేంద్ర ప్రభుత్వం కాల రాస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. దీనిని రక్షించుకోవడం మన అందరి కర్తవ్యంగా భావించాలని వారు వివరించారు. అలాగే నేడు కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం ద్వారా ప్రధానికి లేఖల తో వివరించారని వారన్నారు. కానీ నేడు వాటిని పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం లీగల్, ట్రాన్సాక్షన్ అడ్వైజర్ నియామకాలను పూర్తి చేసిందని వారన్నారు. అటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ అడుగుపెట్టనివ్వమని, అటువంటి వారికి యాజమాన్యం సహకరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు. శాంతియుతంగా మేము చేస్తున్న నిరసనలను పరిగణించి తమ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని, లేనిపక్షంలో మా పోరాట బంధాన్ని మార్చుకోవడానికి ఎక్కువ సమయం పట్టదని వారు అన్నారు. ఇక్కడ పరిస్థితులపై సమగ్ర నివేదిక ద్వారా వివరించ వలసిన బాధ్యత యాజమాన్యం వహించాలని వారు సూచించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో అధికార పీఠం కదిలే విధంగా తమ కార్యాచరణతో ముందుకు రాగలవని వారు హెచ్చరించారు. దేశానికి అన్నం పెడుతున్న రైతుల పోరాటానికి సంవత్సర కాలం గడిచిందని, వారి పోరాటానికి వెరసి ప్రధానే దిగి వచ్చారని కానీ వారు ఈ నల్ల చట్టాలను చేసిన అదే పార్లమెంటు ద్వారా వాటిని ఉపసంహరించుకునేంతవరకూ పోరాటం కొనసాగిస్తామని చెప్పడమంటే ఆ పదవి లో కూర్చున్న మోడీకి వారు ఎంత విలువ ఇచ్చారో అర్థమవుతుందని వారు ఎద్దేవా చేశారు. కనుక పాలకులు ఒక్కసారి విలువలకు తిలోదకాలు ఇస్తే వారి గతి అధ్వాన్నంగా మారడానికి ఎంతో సమయం పట్టదని అన్నారు. నేడు రైతుల డిమాండ్లలో విశాఖ ఉక్కు రక్షణ కూడా నిలిచిందని వారన్నారు. నేడు మోడీ దీనిపై తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించు కోవడానికి మన నిరాహార దీక్షలకు, వివిధ రూపాల్లో మన పోరాటాలతో రైతాంగ పోరాటం కలవడం శుభసూచకమని వారు వివరించారు. ఈ సమయంలో మరింత ఉత్సాహంగా మన పోరాట రూపాలను విస్తరించవలసిన సమయం ఆసన్నమైందని వారన్నారు. అందులో భాగమే నేడు వంటావార్పు కార్యక్రమం,దీనిని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో గాజువాక వై ఎస్ ఆర్ ఇంచార్జ్ దేవన్ రెడ్డి, గాజువాక జనసేన నాయకులు కోన తాతారావు, సిపిఎం స్థానిక కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు సిహెచ్ నర్సింగరావు, డి ఆదినారాయణ, జె అయోధ్య రామ్, గంధం వెంకట రావు, కె. సత్యనారాయణ రావు, వైటి దాస్, జె.సింహాచలం, మురళి రాజు, వై మస్తానప్ప, మసేను రావు, గణపతి రెడ్డి, బొడ్డు పైడిరాజు, విళ్ళ రామోహన్ కుమార్, సిహెచ్ సన్యాసిరావు, డి.సురేష్ బాబు, వరసాల శ్రీనివాస్, పరంధామయ్య, డి వి రమణ రెడ్డి, మహాలక్ష్మి నాయుడు, జి ఆర్ కె నాయుడు, డేవిడ్, ఒప్పంద కార్మికుల సంఘ ప్రతినిధులు శ్రీనివాసరాజు, నమ్మి రమణ, కోవిరి అవతారం, తాతారావు ఆయా కూడలిలో బాధ్యతలు నిర్వహించిన వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు,మహిళలు, ప్రజానాట్యమండలి కళాకారులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన కళాకారులు, వృద్ధులు, చిన్నారులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు, అధికారులు పాల్గొన్నారు.

# మోటూరువానిపాలెంలో ఒటియస్ పై అవగాహన



పరవాడ (విజయభాను న్యూస్) : మండలం రావాడ పంచాయితీ మోటూరువానిపాలెంలో ఒటియస్ పై అవగాహన కల్పించారు, అనంతరం స్థానిక నాయకులు అదికారులు మాట్లడుతూ ఓ.టి.ఎస్ పథకం అమలు మందకొడిగా సాగుతుందని సదరు పథకం గురించి లబ్దిదారులకు అవగాహన కల్పించి పథకం అమలు వేగవంతం చేయాలని సూచిం చారు.కేవలం10వేల రూపాయలు చెల్లించడం వలన అప్పటివరకు ఎంత రుణం వున్నా అది మాఫీ అవుతుందని, కేవలం ఒక్క రూపాయి ఫీజు తో మీ ఇంటి యొక్క హక్కు పత్రాన్ని రిజిస్ట్రేషన్ దస్తావేజు తో ప్రభుత్వం అందిస్తున్నందున ఈ సదావకాశాన్ని ప్రతీ ఒక్కరు వినియోగిం చుకోవాలానీ కోరారు.. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరావు, సర్పంచ్ మోటూరు సన్యాశినాయుడు, వ్యవసాయ మండల కమిటి ఛైర్మన్ కోనరామారావు, వైసిపి గ్రామ కమిటి అద్యక్షులు కావలి శ్రీనువాస్ (కావలివాసు),కార్యదర్శి లక్ష్మణ్ రావు తథితర్లు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పట్ల అందరికీ అవగాహన పెరగాలి

## జివియంసి కమిషనర్ లక్ష్మీశ స్పష్టం

### అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో 72వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశప్రజలకు రక్షణకవచంలా రాజ్యాంగం ఉందని, ఇంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా.బి.ఆర్. అంబేద్కర్ అని జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశా కొనియాడారు. నగరంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో 72వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం - అంబేద్కర్ ఆలోచన అనే అంశంపై సదస్సు నిర్వహించారు. అంబేద్కర్, గౌతమ బుద్ధుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైయిన లక్ష్మీశా మాట్లాడుతూ రాజ్యాంగ ప్రవేశికలో సాంఘిక, ఆర్థిక, సమానత్వం, న్యాయం, సార్వభౌమాధికారం లాంటి అనేక రాజ్యాంగ లక్ష్యాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు. ప్రతీ పాఠశాలలోనూ రాజ్యాంగ ప్రవేశిక గురించి చెప్పాలని, పిల్లలూ, పెద్దలూ రాజ్యాంగం గురించి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. ప్రపంచంలోని అత్యున్నత రాజ్యాంగాన్ని అన్ని వర్గాలవారిని దృష్టిలో పెట్టుకొని డా.బి.ఆర్ అంబేద్కర్ రూపకల్పన చేశారన్నారు. ఆయన స్ఫూర్తిని అందరూ స్వీకరించాలని, ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగం - డా.బి.ఆర్.అంబేద్కర్ అంశంపై జనచైతన్య మండలి వ్యవస్థాప అధ్యక్షుడు పెయ్యల పావన్‌ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్వేచ్ఛా, సమాన్వం, సౌభ్రాతృత్వంపై ఆధారపడి ఎలాంటి అసమానతలకూ తావు లేకుండా రూపొందించిన రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్.అంబేద్కర్ స్పష్టం చేశారు. ఆస్తి, అధికారం, గౌరవం కేవలం ఆధిపత్యకులాలకే దక్కిన నాటి సమాజంలో అందిరికీ సమాన స్థాయిలో అవిదక్కాలని పోరాడిన మానవ హక్కుల యోధుడని కొనియాడారు. భారత రాజ్యాంగం - ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల రక్షణలు అంశంపై హైకోర్టు న్యాయవాది పొట్లూరి సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని పీఠిక, ప్రాధమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయని చెప్పారు. చట్టం ముందు అందరూ సమానమేనని, అందరికీ రక్షణ కల్పించాలని రాజ్యాంగం ప్రభుత్వాలను ఆదేశించిందన్నారు. సామాజిక, ఆర్థిక, సమానత్వం పొందేందుకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ప్రజల రక్షణకు అనేక విధానాలకు రాజ్యాంగంలో చోటు లభించిదన్నారు. భారత రాజ్యాంగం అమలు %--% తీరుతెన్నులు అంశంపై ముస్లిం థింకర్స్ ఫోరం కన్వీనర్ ఎ.ఎం.ఖాన్ యజ్ డానీ మాట్లాడుతూ మనం భారత దేశప్రజలను ఒకే జాతిగా మాట్లాడుతున్నామంటే పెద్ద భ్రమను పెంచిపోషిస్తున్నామని అంబేద్కర్ అన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కుల అసమానతలు సమాజంలో ఉన్నప్పుడు ఒకే జాతి ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మార్చాలని ఒక సారి, సమీక్షించాలని మరోసారి వాదనలను తీసుకు వచ్చిన నేపథ్యంలో రాజ్యాంగం ఫెయిల్ కాలేదని, ఫెయిల్ చేశారని రాష్ట్రపతిగా ఉన్నప్పుడే కె.ఆర్.నారాయణన్ మాట్లాడారని చెప్పారు.

# సత్యదేవుడికి కోటి తులసీదళార్చన సేవా కైంకర్యం





అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి కి డిశంబరు 19వ తేదీ ఆదివారం పౌర్ణమి రోజున శ్రీ గోవిందనామ ప్రచార సేవా సంఘం విజయవాడ తమ తులసీవనం నుండి కోటి తులసీదళాలతో కోటి తులసీదళార్చన సేవా కైంకర్యం చేయ సంకల్పించిన సందర్భంగా శ్రీ గోవిందనామ ప్రచార సేవా సంఘం అధ్యక్షులు సునీతామధుసూధన్ దంపతులు స్వయంగా మర్యదపూర్వకంగా అన్నవరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి త్రినాథ్ బాబు మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత.పూర్ణచంద్రప్రసాద్ లచే కార్యక్రమంనకు సంబంధించిన కరపత్రమును ఆవిష్కరింపచేయడం జరిగింది.రైతుసంక్షేమం కోసం లోక కళ్యాణార్థం ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఇలాంటి కోటి తులసీదళార్చన సేవా కైంకర్యం లు చేస్తూ సాగుతున్నారు.హిందూ ధర్మప్రచారంలో భాగంగా నాలుగవ కైంకర్యం గా ఆ సత్యదేవుని కి జరుగబోతున్న ఈ కోటి తులసీదళార్చన సేవలో భగవత్ బంధువులు అందరూ తమ చేతులతో స్వయం గా స్వామివారి కి తులసీదళాలను సమర్పించి భగవంతుని శ్రీ సత్యదేవుని ఆశీస్సులు పొందవలసినదిగా ఆహ్వానం పలుకడం జరిగింది. ఇందులో భాగం గా సత్యదీక్షప్రచారకర్త నల్లమిల్లి. కృష్ణబాబు మరియు గోవిందనామ ప్రచారకులు రాజాబాబు,రమేష్,మోహన్ పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను త్వరలోనే పరిష్కరిస్తాం





పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ ఊర చెరువు, పెద్ద చెరువు ఆయకట్టు రైతులుకు రాంకీ యాజమాన్యం మరియు ఫార్మా కంపెనీల ప్రతినిధులు గతం లో ఇచ్చిన హామీలు అయినటువంటి పెద్ద చెరువు బారి వర్షాలు వచ్చినప్పుడు రైతులు ఇబ్బందిలు పడకుండా ఉండేందుకు పెద్ద చెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణం చెయ్యటుకు మరియు ఉరచేరువు లోనికి ఫార్మా వ్యర్థ జలాలు విడుదల చెయ్యకుండా , వేరే మార్గం ద్వారా వ్యర్థ జలాలను చెరువులోకి రాకుండా కాలువ నిర్మాణం చేసి ఊర చెరువు ని అభివృద్ధి చెయ్యడానికి గతంలో అంగీకరించిన మేరకు రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు ,సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు ,చుక్క రామునాయుడు , రాంకీ యాజమాన్యం ప్రతినిధులు తో కలిసి ఊర చెరువు ను, పెద్ద చెరువు వద్దకు రాంకీ కంపెనీల ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించి రాంకీ యాజమాన్య ప్రతినిధులుకి రైతుల యొక్క సమస్యలు వివరించి గతం లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పెద్దచెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణం మరియు ఊర చెరువు గట్టు అభివృద్ధి పనులు ను త్వరగా చెయ్యమని విజ్ఞప్తి చేసి రైతులు యొక్క సమస్యను పరిస్కరించమన్నారు.ఈ సందర్భంగా రాంకి ప్రతినిధులు ప్రజాప్రతినిధులు కు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి రాంకీ యాజమాన్యం సిద్ధంగా ఉందని ఈ యొక్క అభివృద్ధి పనులకు ఎస్టిమేట్లు తయారు చేసి చెరువులలో నీరు తగ్గినవెంటనే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు,పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాసట కమిటీ చైర్మన్ పైల హరీష్ , పరవాడ మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పరవాడ వార్డు మెంబెర్లు గండి ఈశ్వరరావు, వర్రీ లక్ష్మీ , పైల అప్పలనాయుడు(అప్పి), సిరిపురపు రాజేష్,పైల వెంకటరావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు, రాంకీ ప్రతినిధులు గిరిధర్ రావు, జగదీష్, శ్రీకాంత్, పెద్ద చెరువు రైతులు పైల రామ చంద్రరావు, చుక్క అప్పలనాయుడు, కర్రీ సూరిబాబు, లాలం అప్పలనాయుడు, కుండ్రాపు నరసింగరావు,చుక్క గోపి, బండారు సత్యం, వర్రీ హరి, ఊర చెరువు రైతులు పైల పైడం నాయుడు, వర్రీ అప్పలనాయుడు, లాలం ముత్యాలు నాయుడు, జగరపు అచ్చిబాబు, గండి వాసు, రెడ్డి చిన్నోడు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన మహత్తరమైన రైతు ఉద్యమానికి జేజేలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ మద్దిలపాలెం జంక్షన్ వద్ద నిర్వహించిన ఒక రోజు సత్యాగ్రహం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి ప్రారంభించి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్లవ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 2020 నవంబరు 26న రైతులు ఢిల్లీలో పోరాటానికి దిగి ఈ నెల 26 నాటికి ఏడాది పూర్తయినదని రైతులు మోడీ ప్రభుత్వం పెట్టిన నిర్భంధాలను ఎదుర్కొని ప్రభుత్వ మెడలు వంచి మూడు నల్ల చట్టాలను వెనుక్కుతీసుకుంటామని ప్రకటన చేసేటట్లు చేయడం రైతుల మొదటి విజయంగా వామపక్షపార్టీలు భావిస్తున్నాయని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాలు రద్దుచేయడంతో పాటు విద్యుత్ ప్రైవేటీకరణ చర్యలు నిలుపుదలచేయాలని, పంటలకు గిట్టుబాటు ధరల గ్యారెంటీ చట్టం అమలు చేయాలని, ఉద్యమంలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, లఖింపూర్‌ఖేర్ రైతులపై కారుతో తొక్కించి హత్యచేసిన కేంద్ర సహాయమంత్రి అజయ్ మిశ్రాను భర్తరఫ్ చేయాలని, తక్షణమే అరెస్టుచేయాలని డిమాండ్ చేస్తూ రైతులు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ కె ఎస్ వి కుమార్, సీపీఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు, సీపీఐ ఎం ఎల్ ఎన్ డి నాయకులు వై కొండయ్య, ఆడారి అప్పారావు తదితరులు మాట్లాడుతూ రైతుల ఉద్యమానికి వామపక్షపార్టీలు సంపూర్ణమద్దతు తెలియజేస్తూ నిర్వహించిన సత్యాగ్రహం పిలుపునిచ్చిందని రైతుల డిమాండ్స్‌తో పాటు విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అమ్మకం నిలుపుదల చేయాలని, నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు చేపట్టే ఉద్యమాలకు వామపక్షపార్టీలు ఎల్లప్పడూ మద్దతు తెలియజేస్తాయని వామపక్షపార్టీల నాయకులు స్పష్టం చేశారు. ఈ సత్యాగ్రహం లో వామపక్ష పార్టీలు నాయకులు బి పద్మ, కె సత్య నారాయణ, బి ఈశ్వరమ్మ, ఆర్ శ్రీనివాసరావు, బి రమణి, ఎస్ కె రెహమాన్, వి కృష్ణారావు కె సత్యాంజనేయ, డి అప్పలరాజు, గుడాల రాంబాబు, ఎం డి బేగం, పి చంద్రశేఖర్, పి ఈశ్వరరావు,వెంకటలక్ష్మి, గీత, ఇందిర, రూప, పద్మ, ఏరుకలమ్మ తదితరులతో పాటు వామపక్ష పార్టీలు కార్యకర్తలు పాల్గొన్నారు

# వీకే పిసిపిఐఆర్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



విశాఖసిటీ (విజయభాను న్యూస్) : చొక్కాకుల లక్ష్మి వెంకటరావు ఆధ్యర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం భాతర రాజ్యాంగ దినోత్సవాన్ని విశాఖపట్నం కాకినాడ పెట్రొలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముందుగా ఆమె రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వీకే పీసీ పీఐఆర్ యూడీఏ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఆమె మాట్లాడుతూ ఇది చరిత్రాత్మకమైన రోజని... 26 నవంబర్ 1949 న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగ ముసాయిదాను ఆమోదించారన్నారు. భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అన్ని వర్గాలకు సమాన స్వేచ్ఛ, సౌభాతృత్వం కల్పించారన్నారు. రాజ్యాంగంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక స్థానాన్ని కల్సించారన్నారు. అందుకే ఆయననందరివాడయ్యాడని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రంలో డీడీ మహా లక్ష్మి దొర, జేడీ శ్రీనివాసమూర్తి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

పాడేరు (విజయభాను న్యూస్) విశాఖపట్నం జిల్లా పాడేరు మండలం కొత్త పాడేరు గ్రామంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా డా'' బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది. తరువాత ఈ సందర్భంగా కురుసా ఉమామహేశ్వరరావు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు మాట్లాడుతూ దేశ ప్రజలకు భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.1949 నవంబర్ 26 న రాజ్యాంగానికి ఆమోద ముద్రా పడినా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించ లేదు.ఆ ఆనవాయితీ 2015 లో అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా నవంబర్ 26 న ఏటా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19 న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.1949లో ఇదే రోజన భారత రాజ్యాంగనికి రాజ్యాంగ సభ ఆమోదం తెలిపింది. తర్వాత 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమల్లోని వచ్చింది నవంబర్ 26 న నేషనల్ లా డే లేదా సంవిధన్ దివాస్ గాను పిలుస్తారు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుసా ఉమామహేశ్వరరావు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు,కురుసా రాజారావు రాష్ట్ర గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి, సల్ల రామకృష్ణ అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి, నందోలి ఉమామహేష్,మినిముల



గోపాల్ పాత్రుడు రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడాలి

శ్రీకాకుళం, : భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవంను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో ఔన్నత్యాన్ని కలిగి ఉందని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి అనేక హక్కులు సిద్ధించాయని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతో శ్రమించారని, ప్రపంచంలోనే అతి పెద్దదైన రాజ్యాంగాన్ని తయారు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. విజయ్ సునీత, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతలు సూచించిన మార్గంలో వారి స్ఫూర్తితో ముందుకు సాగాలి



విఎంఆర్డిఏ : రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శుక్రవారం విఎంఆర్డిఏ కార్యాలయంలో వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, సంయుక్త కమీషనర్ వి.రవీంద్ర , కార్యదర్శి రఘునాథ రెడ్డి మరియు ఉన్నత అధికారులు, సిబ్బంది రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేసారు. అనంతరం వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్పర్సన్ అక్కరమాని విజయ నిర్మల మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలు సూచించిన మార్గంలో, వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని, దేశభక్తి భావాన్ని కలిగి ఉండాలని, చట్టాల పట్ల అవగాహనా పెంపొందించుకోవాలని ఉద్యోగులకు సూచించారు.

## గీతంలో హుండాయ్ కంపెనీ బృందం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ప్రముఖ వాహన తయారీ సంస్థ హుండాయ్ కంపెనీ ప్రతినిధి బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని ప్రయోగశాలలు ఇతర మౌలిక సధుపాయాలను పరిశీలించింది. అనంతరం హుండాయ్ కంపెనీ పరిశోధన మరియు అభివృద్ధి విభాగం (ఆర్ఎన్‌డి) ట్రాన్సిస్ ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జాంగ్ క్యూ చె, విభాగం అధిపతి ఎమ్.ఎన్.సి.రెడ్డి మానవ వనరుల విభాగం అధిపతి అరవింద్ తదితరులు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనలకు గీతం అధక ప్రాదాన్యత ఇస్తోందని అన్నారు. స్థానిక పరిశ్రమలకు పరిశోధన సహకారంతో పాటు కన్సల్టెన్సి సేవలను గీతం ప్రొఫెసర్‌లు అందిస్తున్నారని వెల్లడించారు. ప్రముఖ ఔషధ పరిశ్రమలు డాక్టర్ రెడ్డీ ల్యాబ్, లారెస్ ల్యాబ్, దివిస్ ల్యాబ్‌లతో పాటు టాటా కన్సెల్టెన్సి సర్వీసెస్ వంటి ఐటి కంపెనీలు గీతంతో మెరుగైన సంబంధాలు కలిగి ఉన్నాయన్నారు. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో పరిశోధన కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు. గీతం మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతి సుజుకి, ఫియట్ కంపెనీలలో పనిచేస్తున్నారని వివరించారు. హుండాయి కంపెనీ గీతంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తే తమ సహకారం అందిస్తామన్నారు. కంపెనీ ప్రతినిధులను సన్మానించారు. హుండాయ్ ట్రాన్సిస్ ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జాంగ్ క్యూ చె మాట్లాడుతూ గీతంలోని మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సామర్థ్యం ఉన్నతంగా ఉన్నాయని త్వరలో ప్రాంగణ నియామకాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అసిస్టెంట్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, సైన్స్ డీన్ ప్రొఫెసర్ సుబ్రమణ్యం, మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రీసెర్చి మరియు కన్సల్టెన్సి డైరక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ ఎ.శ్రీరామ్ అసిస్టెంట్ డైరక్టర్ అనిల్ కుమార్ తదితరులు హజరయ్యారు.

# డిశంబరు 1వ తేది నుండి 4వ తేది వరకు వరల్డ్ స్కిల్ కాంపిటీషన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : డిశంబరు 1వ తేది నుండి 4వ తేది వరకు వరల్డ్ స్కిల్ కాంపిటీషన్ లో భాగంగా ఇండియా స్కిల్స్ 2021 అతి పెద్ద నైపుణ్య పోటీలను విశాఖ జిల్లాలో నిర్వహించనున్నట్లు డి.ఆర్. డి .ఎ .ప్రాజెక్టు అధికారి మరియు ఇన్ చార్జి జాయింట్ కలెక్టర్ -3 విశ్వేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ఇండియా స్కిల్స్ రీజనల్ కాంపిటేషన్ (సౌత్) కార్యక్రమాల నిర్వాహణ ఏర్పాట్లు పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 2022న మన దేశానికి చెందిన అన్ని రాష్ట్రాలలో మొదటి, రెండు స్థానాలలో గెలుపొందిన విజేతలను చైనాలో గల షాంగై లో జరిగే ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఆంధ్రాయూనివర్సిటి కన్వెన్షన్ హాలులో డిశంబరు 1న జరిగే ప్రారంబోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, జిల్లా మంత్రులు హాజరౌతున్నారన్నారు. రీజనల్ సౌత్ పోటీలకు సంబందించి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు 400 మంది పోటీ దారులు, 400 మంది డెలిగేట్స్, అధికారులు, సిబ్బంది హాజరౌతున్నారన్నారు. జిల్లాలో గల పది నైపుణ్యాభివృద్ధి ఇన్ స్టిట్యూట్ లలో పోటీలు జరగనున్నాయన్నారు. జిల్లాకు వస్తున్న పార్టిస్పేంట్స్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రైల్వే స్టేషన్ లోను, బస్ స్టాండ్ లలోను వారు ప్రయాణించడానికి ప్రత్యేక బస్సుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సిందిగా ఆర్.టి.సి ఆర్.ఎం .కు సూచించారు. వారు ఉండే హొటళ్ల వద్ద కోవిడ్ టెస్ట్ కు తగిన ఏర్పాట్లను చేయాల్సిందిగా వైద్యాధికారులకు సూచించారు. అదే విదంగా కార్యక్రమాలు జరిగే ప్రాంతాలలో ఫస్ట్ ఎయిడ్ ఫెసిలిటి, అంబులెన్స్, ఇద్దరు డాక్టర్లు, నర్సింగ్ స్టాప్ ను అందుబాటులో ఉంచాలన్నారు. నిరంతర విద్యుత్తు ఉండే విదంగా చూడాలని ఎ.పి.ఇ.పి.డి. సి.ఎల్ అధికారులకు ఆదేశించారు. శానిటేషన్, మొబైల్ టాయిలెట్ లను సిద్దం చేయాల్సిందిగా జి.వి.ఎం .సి ఎడిషనల్ కమిషనర్ ను ఆదేశించారు. కార్యక్రమాలు జరుగుతున్న ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేయాల్సిందిగా పోలీసు అధికారులకు సూచించారు. అగ్నిప్రమాదాల ముందస్తు జాగ్రత్తలలో భాగంగా అగ్నిమాపక శకటాలను అందుబాటులో ఉంచాల్సిందిగా శాఖాధికారులను ఆదేశించారు.

ఎ.పి స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రామకోటి రెడ్డి పవర్ ఫాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఇండియా స్కిల్స్ కాంపిటేషన్ పై వివరించారు. **NSDC; APSSDC** సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 49వ స్కిల్ కాంఫిటేషన్ అని 2011 సంవత్సరం నుండి మన ఇండియా నుండి పాల్గొంటున్నారన్నారు. ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి పోటీలు జరుగుతాయని, కోవిడ్ వల్ల ఈ సారి ఆగస్టు 2022 లో చైనా షాంఘై లో నిర్వహిస్తున్నారన్నారు. 52 రకాల ట్రేడ్ లలో నైపుణ్యాభివృద్ధిలో పోటీలను నిర్వహిస్తారన్నారు. జిల్లా, జోనల్, రాష్ట్రా, రీజనల్, నేషనల్ , ఇంటర్ నేషనల్ స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. సౌత్ రీజనల్ రాష్ట్రాలకు చెందిన నైపుణ్య విద్యార్థులకు డిశంబరు 1 నుండి 4వ తేది వరకు విశాఖలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, జాతీయ నైపుణ్యాభివృద్ధి మరియు రాష్ట్రా నైపుణ్యాభివృద్ధి సంస్థల అధికారులు, పోలీస్, వైద్యా, విద్య, అగ్నిమాపక, విద్యుత్తు, ఆర్.టి.సి, శాఖల అధికారులు హాజరైయ్యారు.

## కష్టపడి పనిచేసే వారికే టికెట్లు.. షో చేసే వారిని పక్కన పెడతా: చంద్రబాబు

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి ఆత్మగౌరవ సభలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో నిర్ణయించింది. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ఇంకా దూకుడుగా వెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. మహిళలపై దుష్ప్రచారం, అసెంబ్లీలో జరిగిన ఘటనలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని తీర్మానించారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికే టికెట్లు ఇస్తామని, షో చేసే వారిని పక్కన పెడతామని చంద్రబాబు తేల్చి చెప్పారు. కొంతమంది కర్చీఫ్ వేసుకుని కూర్చుంటున్నారని, కొందరు పార్టీ కార్యక్రమాలు కూడా నిర్వహించడం లేదని మండిపడ్డారు. రాజకీయాలు మారాయని, అందుకు తగ్గట్టుగా మనం కూడా మారాలన్న చంద్రబాబు... లేకపోతే పక్కన పెట్టేస్తానని హెచ్చరించారు. కొంతమంది నాయకులు దూకుడుగా మాట్లాడటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. భువనేశ్వరి ఇచ్చిన ప్రకటనపై పొలిట్ బ్యూరో సమావేశంలో చర్చించారు.

## ఈనెల 27న ఆన్ లైన్ లో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు విడుదల




తిరుమల (విజయభాను న్యూస్) : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి దర్శనం కోసం డిసెంబర్ నెలకు సంబంధించిన సమయనిర్దేశిత(స్లాటెడ్) సర్వదర్శనం టోకెన్లు నవంబరు 27వ తేదీ ఉదయం 9 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేస్తారు. తిరుమలలో వసతికి సంబంధించి డిసెంబర్ నెల కోటాను నవంబరు 28వ తేదీ ఉదయం 9 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేయడం జరుగుతుందని టిటిడి తెలిపింది. భక్తులు ఈ విషయాన్ని గుర్తించి స్వామివారి దర్శనం టోకెన్లు, తిరుమలలో వసతి బుక్ చేసుకోవాలని టిటిడి కోరుతోంది.

# చంద్రబాబు ఒక రాజకీయ ఉగ్రవాది

- చంద్రబాబు జగన్ ని గాలి లో కలిపేస్తాను అని అనడం దేనికి సంకేతం
- సీఎం జగన్ ను హత్య చేయడానికి చంద్రబాబు ఏమైనా కుట్ర చేస్తున్నారా ?
- చంద్రబాబు తన రాజకీయ అవసరాల కోసం ఎన్టీఆర్ కూతురుని రోడ్ మీదకి లాగుతున్నాడు
- రాజకీయ మనుగడ కోసం అయ్యన్న పాత్రుడు అధికారులపై కారు కూతలు కూస్తు బూతులు మాట్లాడుతున్నాడు
- విశాఖ తెలుగు దేశం పార్టీ కార్యాలయం సైకోలకి నిలయంగా మారింది
- వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు రాజకీయ ఉగ్రవాది లో మాట్లాడుతూ రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు సన్నాహాలు చేస్తున్నారని వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ ఆరోపించారు. శుక్రవారం నగరంలోని వైస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పైన నిప్పులు చెరిగారు. చంద్రబాబు జగన్ ని గాలి లో కలిపేస్తాను అని అనడం దేనికి సంకేతం, ముఖ్యమంత్రి జగన్ని హత్య చేయడానికి చంద్రబాబు ఏమైనా కుట్ర చేస్తున్నారా అనే అనుమానాన్ని వ్యక్త పరిచారు. గతంలో తనకి అడ్డుగా ఉన్న ఎంతో మందిని హత్య చేయించిన చరిత్ర చంద్రబాబు సొంతం అని ఎద్దేవా చేసారు. గతంలో వంగవీటి మోహన్ రంగా, మల్లెల బాబ్జి , పింగళి దశరథ రామ్, ఎలిమినేటి మాధవ్ రెడ్డి ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మందిని చంద్రబాబు చంపించారు. పిల్లని ఇచ్చిన మామ ఎన్టీర్ ని మానసికంగా హత్య చేసి చంపేశాడు, ముద్రగడ పద్మనాభాన్ని , కన్నా లక్ష్మి నారాయణ ని హత్య చేయాలనీ కుట్రలు పన్నాడు ఇంత నీచమైన చరిత్ర కలిగిన చంద్రబాబు సీఎం జగన్ ని ఉద్దేశించి గాలి లో కలిపేస్తాను అంటుంటే నాకు ఎదో అనుమానంగా ఉంది ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉంది అని కొండా రాజీవ్ గాంధీ అన్నారు. అసెంబ్లీ లో ఎక్కడ కూడా భువనేశ్వరి పేరు ప్రస్తావించలేదు కానీ చంద్రబాబు తన భార్యకి జరగలేని అవమానం జరిగినట్టు ఊరూరా తిరుగుతూ ఎన్టీఆర్ కూతురు పరువు కావాలనే తీస్తున్నాడు అని నాకు అనిపిస్తుంది అలాగే ఇక్కడ విశాఖ టీడీపీ నాయకులూ కూడా తెలియనివారికి కూడా తెలిసేలా డప్పు వేసి మరి చాటింపు వేసేలా వింత కార్యక్రమాలు చేసిన భువనేశ్వరి పరువు బజారుకి ఈడిస్తున్నారు ఇదంతా చూస్తుంటే విశాఖ టీడీపీ వాళ్ళకి చంద్రబాబు మీద ఉన్న కడుపు మంటని ఈ రకంగా అయన భార్య పరువు తీస్తూ రాక్షస ఆనందాన్ని పొందుతున్నట్టు అనిపిస్తుంది అన్నారు.

1000 గొడ్లను తిన్న రాబందు ఒక గాలి వానకి చాచింది అన్నట్టు ఎంతో మందిని ఉసురు పెట్టిన చంద్రబాబు జగన్ ఫ్యాన్ గాలిలో ప్రజల ఉసురు తగిలి రాజకీయంగా సర్వ నాశనం అయ్యాడు ఇప్పుడు చేసేది ఏమి లేక వంక లేనమ్మ డొంక పట్టుకుని ఎడిసినట్టు మా ప్రభుత్వం మీద పడి ఏడవడమే పనిగా



పెట్టుకున్నాడు. వరద బాధితుల పరామర్శ లో కూడా చంద్రబాబు రాజకీయ విమర్శలు చేస్తున్నారు. వై ఎస్ ఆర్ మరణించిన ప్రజల గుండెలలో బ్రతికే ఉన్నారు.కానీ మంగళగిరి లో లోకేష్ ఒడిపోయినప్పుడే చంద్రబాబు చచ్చిపోయారు. మొన్న కుప్పంలో కుప్పకూలిపోయినప్పడే చంద్రబాబు బతికున్న జీవశ్చవంతో సమానం అయిపోయాడు.గత కొన్ని రోజులుగా విశాఖ టీడీపీ కార్యాలయం లో వింత పోకడి నడుస్తుంది. ముఖ్యమంత్రి జగన్, పార్టీ ముఖ్య నాయకుల ఫొటోలతో అసభ్యకరమైన కార్యక్రమాలు చేస్తున్నారు.ఆది టీడీపీ కార్యాలయమా లేక పిచ్చి అసూపత్రా దమ్ము ఉంటే బయటకు వచ్చి అటువంటి కార్యక్రమాలు చేయండి.. ప్రజలే మిమల్ని చెప్పులతో కొడతారు. తక్షణమే టీడీపీ నాయకులు సీఎం జగన్ కు క్షేమపణ చెప్పాలి.

టీడీపీ కార్యాలయం లో జరిగిన కార్యక్రమాలు పై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలి, మేము అటువంటి కార్యక్రమాలు చేయగలం కానీ పార్టీ మాకు సంస్కారం నేర్పింది.మా సహనాన్ని టీడీపీ నాయకులు పరీక్షించవద్దు. అయ్యన్న పాత్రుడుకి పదవి పోయి , అధికారం పోయి బాగా పిచ్చి పడినట్టు ఉంది అందుకే కాబోలు దిక్కుమాలిన బూతులు మాట్లాడుతున్నాడు కనుక ఇక నైనా ఇలా బూతులు మాట్లాడడం మానేసి వొళ్ళు దగ్గర పెట్టుకోవాలని హితవు పలికారు.మా మంచితనాన్ని చేతకాని తనంగా తీసుకుంటే అది టీడీపీ కె ముప్పు, మేము టీడీపీ వారికంటే వింత వింత కార్యక్రమములు చేయగలం వారికంటే ఎక్కువ భూతులు మాట్లాడగలం కానీ సభ్యత సంస్కారం ఉన్నవాళ్ళం కాబట్టి నోటితో మర్యాదగా సమాధానం చెప్తున్నాం తీరు మార్చుకోకపోతే ఈసారి చేతులతో కాదు చెప్పులతో సమాధాం చెప్తాను అని కొండా రాజీవ్ గాంధీ హెచ్చరించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శశికళ , కార్పొరేటర్ రేయ్యి వెంకటరమణ , పేడాడ రమణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## 'వన్ - టైం' సెటిల్మెంట్ లపై ప్రజలకు అవగాహన కల్పించండి

- జీవిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) ::- "వన్-టైం" సెటిల్మెంట్ లపై ప్రజలకు అవగాహన కల్పించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ సచివాలయ కార్యదర్శిను ఆదేశించారు. శుక్రవారం ఆయన 5వ జోన్ 49వ వార్డు బర్మా క్యాంప్ 248 సచివాలయంలో ప్రభుత్వంచే ఇళ్ళకు ఋణం పొందిన వారికి "వన్- టైం" సెటిల్మెంట్ ద్వారా ఋణం తీర్చిన వారికి ఋణ విముక్తి ధ్రువపత్రాలను కమిషనర్ అందించారు. సచివాలయ కార్యదర్శులు అందరూ "వన్- టైం" సెటిల్మెంట్ ఏ విధంగా ఉయోగాపడుతుందో ఇండ్ల యజమానులకు దాని ఆవశ్యకతను గురించి, పూర్తి వివరాలతో వారికి అవగాహన కల్పించి తిరిగి చెల్లించే విధంగా తెలియజేయాలన్నారు. అనంతరం పక్కనే ఉన్న జివిఎంసి హై స్కూల్, ప్రైమరీ స్కూలు ను పరిశీలించి, అదే సమయంలో మధ్యాహ్నం భోజనం పెడుతున్న దృశ్యాలను వీక్షించి భోజనం ఎంతమందికి పెడుతున్నారని, మెనూను అడిగితెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భోజనం బాగుందా అని పిల్లలను అడిగితెలుసుకున్నారు. "నాడు-నేడు" పథకంలో జరిగిన పనులు ఏమి జరిగినాయి అని తెలుసుకొని, పాఠశాల మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పిల్లలకు త్రాగు నీరు అందించే ఆర్.ఒ.ప్లాంట్ ఒక వారం రోజుల నుండి పనిచేయడం లేదని ప్రధానోపాధ్యాయుని కమిషనర్ దృష్టికి తీసుకురాగా ఆర్.ఒ.ప్లాంట్ యొక్క మరమ్మతులు త్వరితగతిన చేయించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, హై స్కూలు, ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ నుంచి ధాన్యం లారీలు రానీయెద్దు.. సరిహద్దులో 3 చెక్‌పోస్టులు ఏర్పాటు

గద్వాల: ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం తెలంగాణలోకి ప్రవేశించకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. జోగులాంబ గద్వాల జిల్లాలో 3చోట్ల ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. కేటీ దొడ్డి మండలం నందిన్నె, గట్టు మండలం బల్గెర, ఉండవల్లి మండలం పుల్లూరు వద్ద తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు గద్వాల జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులతో కూడిన బృందం ధాన్యం రాకను పర్యవేక్షిస్తోంది.

ఈమేరకు పుల్లూరు చెక్‌పోస్టు వద్దకు ఏపీ నుంచి ధాన్యం లోడుతో వచ్చిన లారీలను అధికారులు వెనక్కి పంపుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్న వ్యాపారులు కనీస మద్దతు ధరకు తెలంగాణలో విక్రయిస్తున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com